VISALAANDHRA, VIJAYAWADA Phone No 376

4 పేజీలు 6 సహా పైసలు రిజిస్టరు నెం 193

నేడే చూడండి!
వీరభాస్కరుడు

విశాలాంధ్ర

Iris Inks for PENS IN FIVE COLOURS
ఐరిస్ సిరాలు
పాన్‌పెన్ కలాలకు చాలా మంచివి
తయారు చేయువారు.
Research Chemical Laboratories,
Madras - 4, Bangalore - 3, New Delhi - 1
REGHLAD'S Iris INK

సంపుటి 8 | విజయవాడ * మే 18 1959 * సోమవారం | సంచిక 38

చట్టవిరుద్ధచర్యలద్వారా కేరళ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి యత్నం

కుల, మతశక్తుల సన్నాహాలపై ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గం హెచ్చరిక

ఈ యత్నాలను భగ్నం చేయవలసిందిగా ప్రజాస్వామ్యవాదులకు,ప్రజలందరకూ విజ్ఞప్తి

హైదరాబాద్, మే 16

కాంగ్రెసేతర అభ్యుదయ పక్షాలు సాగించే చట్టబద్ధ పరిపాలనకు, అభివృద్ధికర సంస్కరణలకు కాంగ్రెస్ రక్షణ కల్గించకపోగా, ఆ ప్రభుత్వాన్ని కూలదోయడానికి సమకట్టిన కుల, మత శక్తులకు, అభివృద్ధి నిరోధకులకు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం మద్దతిస్తుండడం, మిక్కిలి శోచనీయమని ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టుకమిటి కార్యవర్గం తన తీర్మానం తెలియజేసింది.

విద్యా బిల్లును వ్యతిరేకించే సాకుతో అక్కడ నాయర్, క్రిస్టియన్ అభివృద్ధినిరోధకులు కాంగ్రెస్, పి. ఎస్. పి, తదితర ప్రతిపక్షాల మద్దతు తీసుకొని తమ ఆధిపత్యంలోని స్కూళ్ళను మూసివేయడానికీ, తద్వారా రాష్ట్రంలో శాంతిభద్రతలను భగ్నం చేయడానికి తలపెట్టారనీ, వ్యవసాయ సంస్కరణల బిల్లు, పంచాయితీ బిల్లు మొదలైన అభివృద్ధికర సంస్కరణలను భగ్నం చేయడమే వీరి నిజ ఉద్దేశ్యమనీ కార్యవర్గం స్పష్టం చేసింది.

కేరళ ప్రభుత్వాన్ని తద్వారా ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ప్రజాస్వామ్యవాదులందరు ముందుకు రావలసిందిగా విజ్ఞప్తి చేసింది.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం ఈనెల 12 నుండి 15 వరకు ఇక్కడ జరిగింది. ఈ సమావేశంలో కేరళ సమస్యను చర్చించి కార్యవర్గం చేసిన తీర్మానం పూర్తి పాఠం ఇది:

"కేరళ కాంగ్రెసు, పి. ఎస్. పి. తదితర ప్రతిపక్షాలు కుల, మత సంస్థలు కేరళ ప్రభుత్వాన్ని అధికారంలో నుండి పడగొట్టడానికి అవలంబించుతున్న ప్రజాస్వామ్య విరుద్ధమైన, హానికరమైన పద్ధతులకు ఆ రాష్ట్రంలో చాలా అనాధారణ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇందుకు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యవర్గం తన తీవ్రాందోళనను వ్యక్తం చేస్తున్నది.

కాంగ్రెస్, పి. ఎస్. పి. తదితర ప్రతిపక్షాలు రెచ్చగొట్టి ప్రోత్సహించిన ఫలితంగా నాయర్ సర్వీస్ సొసైటీ క్రైస్తవ మతాధిపతులు తమ ఆధ్వర్యాన నడిపిస్తున్న పైచేటు స్కూళ్ళన్నింటిని మూసివేయడానికి నిశ్చయించారు. ఆవిధంగా రాష్ట్రంలో శాంతి భద్రతలను భగ్నం చేయడానికి అతి విషమపరిణామాలు కల్గించడానికి తయారవుతున్నారు.

పైచేటుస్కూళ్ళలోను, ప్రభుత్వ స్కూళ్ళలోను, కూడా ఉపాధ్యాయులను పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎంపిక నుమోదించాలని కేరళ విద్యాబిల్లులోని 11 వ క్లాజు నిర్దేశించుతోంది. దీనికి ప్రతిబంధంగా స్కూళ్ళను మూసివేస్తున్నారని వీరు చెబుతున్నది ఒక సాకుమాత్రమే. కేరళ విద్యాబిల్లులో సుప్రీంకోర్టుతీర్పులను అనుగుణ్యంగా సవరణలు చేశారు. రాష్ట్రపతి ఈబిల్లును ఆమోదించారు కూడా.

అటువంటి సందర్భంలో ఈ విద్యా సంస్థల్ని వ్యతిరేకించడం అంటే సంస్థల్ను మూసివేయడం చేసి విద్యార్థులకు విద్యా సౌకర్యాలు లేకుండా చేయడం చాలా దారుణమైన విషయం.

ఇదేవిధంగా నాయర్ సర్వీస్ సొసైటీవారు విద్యాబిల్లులో, పేదరికంలో తరగతులవారికి స్థానాలు రిజర్వు చేసినవాటిని కూడా పూర్తి ప్రజాస్వామ్య విరుద్ధమైన, అనాగరికమైన విషయం. సాంఘికంగా, రాజకీయంగా సాంస్కృతికంగా; ఆర్థికంగా ఇంకా వెనుకబడిన వర్గాల వారికు, కులాల వారికు, మతాల వారికు తమ ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించడం ప్రజాస్వామ్య లక్షణం. ఇటువంటి రిజర్వేషన్లు అమలు జరపడం కూడా. ఇటువంటి రాష్ట్రాలు, జిల్లాలు, అనేక మంది ఉన్నారు. ఇటువంటి సందర్భాన్ని ఆసరాగా తీసుకొని ప్రజల్ని రెచ్చగొట్టి ప్రజాస్వామ్యాన్ని అణచివేయడానికి ప్రయత్నిస్తున్నారు.

హక్కు కల్గిస్తుంది కౌలుదారులను బాగా తగ్గించుతూంది, భూస్వాముల భూమికి న్యాయంగా గరిష్టపరిమితిని నిర్ణయించుతూంది, ఈ పరిమితిని తప్పించుకోకుండా అన్నిపట్టు పట్టాలు చేసింది.

కేరళ ప్రభుత్వం మరో ముఖ్యమైన బిల్లునుకూడా తయారు చేసింది. అదే పంచాయితీబిల్లు. ఈ బిల్లుప్రకారం పంచాయితీలకు విస్తృతాధికారాలు లభించుతాయి. పరిపాలనా వికేంద్రీకరణ పద్ధతిని గ్రామానికి నిగమైన పునాదిగా అభివృద్ధి కార్యక్రమాలను జయప్రదంగా అమలుచేసే సాధనాలుగా పంచాయితీలు తయారవుతాయి.

ఈ బిల్లుకు కూడా ఇప్పుడు శాసనసభ చర్చించుతోంది.

ప్రజలలో స్వసామర్థ్యశక్తిని బాగా పెంపొందించడం, ప్రభుత్వం ప్రజల సహకారంతో పునర్నిర్మాణ కార్యక్రమాలను ద్విగుణీకృతంగా సాగించుకోవడం జరుగుతూంది. సాగుకు లాయకైన లక్షలాది ఎకరాల బంజరు భూమిని కేరళ ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు, పేదరైతులకు పంచిపెట్టింది. ఇటువంటి అనేక అభివృద్ధికర సంస్కరణలను ఈ నాడు కేరళ

(మిగతా 8 వ పేజీలో)

జయప్రకాశ్ ప్రకటనకు నంబూద్రిపాద్ జవాబు

తిరువనంతపురం, మే 15

"కేరళ కమ్యూనిస్టులగురించి జయప్రకాశ్ నారాయణ చేసిన ప్రకటన కమ్యూనిస్టులపై ఆయనకుగల గుడ్డి వ్యతిరేకతను తెలియపరుస్తుంది. తాను రాజకీయపార్టీలకతీతుడ్నైనట్లుగానూ, అన్నిపార్టీలయెడ నిష్పాక్షికంగా ఉన్నట్లుగానూ తనకు తానుగా చెప్పుకునే పద్ధతిలో, ఆయన చేసిన ప్రకటనకూ పొత్తు కుదర్చడం అసాధ్యం" అని నేడు కేరళ ముఖ్యమంత్రి శ్రీనంబూద్రిపాద్ శ్రీజయప్రకాశ్ నారాయణకు సమాధాన మిచ్చారు.

జయప్రకాశ్ విమర్శించిన ప్రతి విషయానికీ కేరళ ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ఈ విధంగా చెప్పారు:

తాను వ్యభిచరించబోయే వ్యక్తిని గురించిగాని, సంస్థను గురించిగాని, సత్యోపాసకుడు చెప్పినపుడు, ఆయన వాస్తవాన్ని చెబుతాడని కనీసంగా ఆశిస్తాం. సర్వోదయ కార్యకర్త ఆ విధంగా నిజం చెబుతాడనే ఆశిస్తాం.

తాను కేరళలోనా వాస్తవపరిశీలన ఏమీ చేయలేదనీ, కమ్యూనిస్టులేమి చెబుతారో అదే తెలుసుకోలేదని జయప్రకాశ్ ఒప్పుకున్నారు. అయినప్పటికీ కేరళలో కమ్యూనిస్టులు ప్రజాస్వామ్యాన్ని, ప్రజాస్వామ్య రహిత పద్ధతుల్లో ఈ పరోక్షంగా మరుగుపరుస్తున్నారన్న చిత్రణ ఆయన కేర్పడిందని నిస్సందేహంగా చెప్పివేశారు.

ప్రధానంగా కమ్యూనిస్టు ప్రభుత్వం చాలా మొరటులవంగా వ్యవహరిస్తోందని జయప్రకాశ్ నారాయణ ఆరోపణ చేశారు. ఈ అభిప్రాయం ఏవాస్తవికాధారాలపై నిర్మించారో చెప్పగలరా అని నంబూద్రిపాద్ జయప్రకాశ్‌ను ప్రశ్నించారు.

అన్ని ముఖ్య విషయాలపై భూసంస్కరణలు, విద్యాసంస్కరణలు, పంచాయితీ సంస్కరణ విధానాలు-వీటన్నిటిపైనా కాంగ్రెసుతో సహా అన్ని ప్రతిపక్షవిధానాల ప్రకటనలను పునాదిగా చేసుకొన్నే, కమ్యూనిస్టు ప్రభుత్వం తన విధానాలను రూపొందించడానికి ప్రయత్నిస్తుందని ప్రజల్లో చెప్పారో జరిగిన సంఖ్యా, ఇంకా రాజకీయంగా కమ్యూనిస్టులను బలపరచడం లేదన్న సంగతిని గుర్తించే, కాంగ్రెసుతో సహా ఇతర పార్టీలు రూపొందించినవాటిని పరిశీలించడానికి కూడా చేతులు సాచకుండా అన్నారు.

ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీకి నూటికి 35 ఓట్లు వచ్చాయని జయప్రకాశ్ అన్న మాటలను ఆయన ఖండించారు. కమ్యూనిస్టుపార్టీ బలపర్చిన స్వతంత్ర అభ్యర్థులకు వచ్చిన ఓట్లు, కమ్యూనిస్టుపార్టీకి వచ్చిన ఓట్లలో లెక్కకు రాలేదనీ వీటిని కూడ కలిపితే, ఇంకా ఎక్కువ శాతం వస్తుందనీ నంబూద్రిపాద్ అన్నారు.

తనకొరకూ, దేశంకొరకూ జయప్రకాశ్ నిజాయితీగా ఉండదలచుకుంటే, కేరళకు వస్తూంటపడేస్తూన్న మెజారిటీ, మైనారిటీ సూత్రాన్ని, దేశంలో మరి యితర ప్రభుత్వాలకు కూడ ఆయన వర్తింప జేయాలన్నారు కేరళ ముఖ్యమంత్రి.

(శ్రీ నెహ్రూ) నాయకత్వం క్రింద ఏర్పడిన కేంద్ర ప్రభుత్వం కూడ 1952, 57 లో కేరళకమ్యూనిస్టుపార్టీకి 57 లో వచ్చిన ఓట్లకంటె తక్కువ ఓట్లసంఖ్యలోనే అధికారానికి వచ్చిందన్న వాస్తవాన్ని జయప్రకాశ్ కాదనగలరా? అని నంబూద్రిపాద్ ప్రశ్నించారు. మైనారిటీ ప్రభుత్వమైన కేంద్ర ప్రభుత్వం చెలాయిస్తూన్న పాక్షిక ఏకపక్షధోరణి కేరళ కమ్యూనిస్టు పార్టీ జయప్రకాశ్ నిరాకరిస్తారో చెప్పమని ప్రశ్నించారు.

జయప్రకాశ్ కమ్యూనిస్టుపార్టీపై గుడ్డివ్యతిరేకతను విడనాడి, ఇంకా ఎక్కువ వాస్తవికతను ప్రదర్శిస్తారని ఆశిస్తున్నానన్నారు. తాను రాజకీయ పార్టీల కతీతుడనని స్వయంగా చెప్పుకొని శ్రీ జయప్రకాశ్ మాటలకు ఎక్కడ పరిమితులున్నవి ఆయన [illegible]

సైనిక కూటముల నిర్మాణం ప్రమాదకరం

లండన్, మే 16

ఆగ్నేయాసియా సైనిక కూటమి నేర్పరచటం, బ్రిటిష్ ప్రభుత్వం సైనిక వ్యవహారాలలో చేసిన సంస్కరణ తప్పిపోవుటకు లేబరు పార్టీ సభ్యుడు హెరాల్డ్ విల్సన్ బ్రిటిష్ పార్లమెంటులో ప్రసంగిస్తూ అన్నారు.

జెనీవా సమావేశంలో పాల్గొనేందుకు జెకోస్లోవేకియా హక్కు

నోవోట్నీ వివరణ

ప్రాగ్, మే 16

జర్మనీ సమస్యలనుగురించి ప్రస్తుతం జెనీవాలో జరుగుతూన్న విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొనే హక్కు తన దేశానికున్నదని జెకోస్లోవేకియా అధ్యక్షుడు అంటోనిన్ నొవోట్నీ పిల్సెన్ ఫ్యాక్టరీ కార్మికుల సభలో ప్రసంగిస్తూ అన్నారని జెక్కు అధికార వార్తాసంస్థ 'సేతేకా' తెలిపింది.

ఆయన ఈ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు

1938 లో మన దేశ మనుగడకే ప్రమాదం ముంచుకొచ్చిన రోజుల్లో ఈ పశ్చిమదేశాలు మాదూ అవలంబించిన వైఖరినిబట్టే మన ఈ హక్కును భంగపరచుకోవలసిన అవసరం ఏర్పడుతున్నదని ఆ దేశాల ప్రభుత్వాలు మాడింటికీ స్పష్టంచేయదలిచాను

(మ్యూనిక్ సమావేశంలో జెకోస్లోవేకియా ఆక్రమణ అధికారాలను బ్రిటిష్, ఫ్రెంచి ప్రభుత్వాలు హిట్లరుకు దఖలు పరిచింది 1938 లోనే).

"జెనీవాసమావేశంలో పూర్తిగా పాల్గొనే నైతిక, రాజకీయ హక్కులు జెకోస్లోవేకియా కున్నవి.

"ప్రపంచంలో శాంతియుత పరస్పర అవగాహన నెలకొల్పేందుకు మేము దోహదం చేయగోరుతున్నాం.

జర్మన్ సైనిక తత్వవాదుల మూలకంగానూ, పన్ పాథించుతో జూస్తున్న జర్మన్ దురాక్రమణ వాదులకల్లనూ జెకోస్లోవేకియా భద్రతకు ఇప్పటికీ ముప్పురాకుండా ఉండేలా శాశ్వత హామీలు చేకూరాలనే ఆసక్తి మా కెంతయినా ఉంది."

పెట్టుబడిదారులు సమరసధోరణి ప్రదర్శిస్తే కార్మికులు సంప్రదింపులకు సదా సంసిద్ధమే

ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వైఖరిని వివరిస్తూ గుంటూరులో జరిగిన గొప్ప బహిరంగసభలో శ్రీ డాంగే ఉద్బోధ

గుంటూరు, మే 16

కార్మికుల హక్కులను రక్షించేందుకై వారి ముందుండి పోరాటాలు నడపటానికి మాత్రమేగాక పెట్టుబడిదారులు సామరస్య వైఖరి ప్రదర్శించి సట్లయితే రాజీలు ఒప్పందాలు కుదుర్చుకోటానికికూడా ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు సిద్ధంగా ఉంటుందని శ్రీ ఎస్. ఎ డాంగే నిన్న ఇక్కడ జరిగిన గొప్ప బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

గుంటూరు - మంగళగిరి రోడ్డులో బి. వి. టి కంపెనీ ప్రక్కన ఉన్న స్థలంలో జరిగిన ఈ బహిరంగ సభకు సుమారు 50 వేల మంది ప్రజలు హాజరయ్యారు. అంతకుముందు 20 వేల మంతో గొప్ప ఊరేగింపు జరిగింది

మహాసభకు శ్రీ నాపట్రి నాగయ్య గారు అధ్యక్షత వహించారు

శ్రీ డాంగే తన ప్రసంగంలో ఇలా అన్నారు.

"ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ సమ్మెలద్వారా దేశాన్ని విచ్ఛిన్నంజేసి, సమ్మెలద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని ప్రయత్నిస్తుందని మమ్మలను నిందిస్తున్నారు. కేవలం సమ్మెలద్వారా మేఅధికారాన్ని చేపట్ట ప్రయత్నిస్తున్నామని అనటం వారి "తెలివితేటలు" ఏతీరుగా వున్నాయో బట్టబయలుచేస్తుంది

"ఇటువంటి దృక్పథంతో ప్రభుత్వం మా ఎడల, మా సంస్థల్ల విచక్షణ చూపుతూంది కార్మికులకు మా సంస్థ ప్రాతిధ్యం వహించనీ జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసే ప్రాతినిధ్యసంస్థ అని చెప్పుకున్నారు. మాకు ప్రాతినిధ్యం ఉందో లేదో, ఏపట్టణంలోనైనా బాలెట్ పెట్టి

(మిగతా 4 వ పేజీలో)

భాక్రానంగల్ రష్యా టర్బైన్లు

నంగల్, మే 14

భారీ విద్యుత్ యంత్రాలు, ఇతర యంత్రాలతోపాటు సోవియట్ ప్రభుత్వం భారతదేశానికి పెద్ద పెద్ద టర్బైన్లనూ (జల విద్యుదుత్పాదక యంత్రాలు), పెద్ద పెద్ద జనరేటర్లనూ కూడా సప్లయి చేస్తుందని సోవియట్ భూగర్భశాఖ మంత్రి సి. వై. అంటోనోవ్ నేడు నంగల్ లో తెలిపారు. భాక్రాడామ్‌లో 90 వేల కిలోవాట్ల జలవిద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసే కల రెండవ పవర్ హౌసులో వీటిని అమర్చుతారన్నారు.

ఆంధ్ర యూనివర్సిటీ ఇంటర్ పరీక్ష ఫలితాలు రెండవ పేజీలో

20 వేల మంది ప్రజలతో బ్రహ్మాండమైన ఊరేగింపు

ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ మహాసభసందర్భంలో

గుంటూరు, మే 16

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ద్వితీయ మహాసభ సందర్భంలో ఈ రోజు సాయంత్రం గుంటూరు పట్టణంలో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది. పురప్రజలందరినీ ఈ ఊరేగింపు ఉత్రోత లూపింది. వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రతినిధులలో ప్రేక్షకులలో మాటలకతీతమైన ఉత్సాహం పూరించింది.

ఊరేగింపులో 20 వేల మందికిపైగా పాల్గొన్నారు. యూనిఫారం ధరించిన స్త్రీ వాలంటీర్లు, పురుష వాలంటీర్లు సుశిక్షితంగా ఊరేగింపులో పాల్గొన్నారు. గుంటూరు పట్టణంలోని వివిధ పొగాకు కంపెనీల కార్మికులు తమతమ యూనియన్ల తరపున ఎర్ర జెండాలతో ప్రతిభలు కట్టుకొని ఊరేగింపులలో పాల్గొన్నారు. పీలూరు బీడీ కార్మికులు కూడా పెద్ద ప్రతిభలు కట్టారు.

ఊరేగింపులో వివిధ కార్మిక సంఘాల బ్యానర్లు, పతాకాలతో పాల్గొన్నారు. తిరుపతి స్వాతిముత్యాల ఫ్యాక్టరీకాని నినాదాలిచ్చారు.

"అభిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు వర్ధిల్లాలి! ప్రపంచశాంతి వర్ధిల్లాలి! కార్మికైక్యం వర్ధిల్లాలి! [illegible]

లతో ఊరేగింపు సాగిపోయింది. పసిబిడ్డల తల్లులు తమ పిల్లలను చంకన పెట్టుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. ఊరేగింపులో పాల్గొన్న 20 వేలమంది లోను సగంమంది స్త్రీ కార్మికులు కావటం గమనార్హమైనది. రకరకాలైన విచిత్ర వేషాలు, సాముప్రదర్శనలు ఊరేగింపులో వున్నాయి,

ఊరేగింపు పట్టణంలోని ప్రధాన వీధులన్నీ తిరిగి గ్రాండ్ ట్రంక్ రోడ్డులోని బి. వి. టి. కంపెనీ ప్రక్కన బహిరంగసభకొరకు కేటాయించిన సభా స్థలానికి చేరింది.

యూనియన్ కార్యాలయ ప్రారంభోత్సవం

పెదకాకాని దగ్గర గల పేపలతా ఇక్నస్టైల్ వర్క్స్ యూనియన్ నిర్మించుకొన్న కార్యాలయ భవనానికి నిన్న రాత్రి 9 గంటలకు శ్రీ ఎస్. ఎ డాంగే ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంలో జరిగిన సభకు యూనియన్ అధ్యక్షులు శ్రీ వేముల బల్లి శ్రీకృష్ణ గారు అధ్యక్షత వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మిల్లు మేనేజరు, ఇతర ముఖ్యోద్యోగులు కూడా పాల్గొన్నారు. కార్మిక నాయకులు [illegible]

కార్మికులందరకు పప్పు బెల్లాలు పంచబడినవి. ఆహ్వానితులకు తేనీటివిందు చేయబడింది. మిల్లు మేనేజరు కార్మికులకై శ్రీ డాంగే మిల్లులోని వివిధ భాగాలను పరిశీలించారు.

ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ డాంగే ఈ విధంగా కార్మికసంఘ కార్యాలయ భవనం నిర్మించుకోవడాన్ని ప్రశంసించారు. ఈ 60 సంవత్సరాల జీవితంలో కార్మిక సంఘం స్వంతంగా నిర్మించుకొన్న భవనానికి ప్రారంభోత్సవం గావించడం ఇదే ప్రథమమని పేర్కొన్నారు. కార్మికులమధ్య తిరగకుండుట, శక్తివృథాగానివ్వక ఈవిధంగా స్వంత భవనాలు నిర్మించుకోవటం [illegible]

ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ మహాసభ దృశ్యాలు

శ్రీ రాజబహదూర్‌గౌడ్ (యం. పి.) పతాకాన్ని ఆవిష్కరిస్తున్నారు



పతాక వందనం చేస్తున్న ప్రతినిధులు

విశాలాంధ్రలో విజయయాత్ర సాగిస్తున్న
రవి ఆర్ట్ థియేటర్స్ (మద్రాసు) వారిచే
రక్త కన్నీరు
ఈ త్రింద థియేటర్లలో ప్రదర్శించబడును
మే 17 & 18 - ఏలూరు - ఎగ్జిబిషన్ థియేటరులో
మే 19 & 20 - కాకినాడ - మేనేజరు థియేటర్‌లో
మే 21 లేదీ - పెంటపాడులో

విశాలాంధ్ర

సోమవారం 18-5-1959

వికారి నామ సంవత్సర
వైశాఖ శుద్ధ
పంచమి తె. 3 - 59
ఉత్తర సా. 5 - 41

పొగాకు పరిశ్రమ-ప్రభుత్వ నిర్లక్ష్యం

ఆంధ్రలో పొగాకు పరిశ్రమలో ఏర్పడిన సంక్షోభాన్ని గురించి చర్చించేందుకు ఈ నెల 8 వ తేదీన ఢిల్లీలో అధికార, అనధికార ముఖ్యుల సమావేశం జరిగింది. సమావేశ ఫలితాలను ఆంధ్రప్రదేశ్ స్వయం పాలన మంత్రి శ్రీ తిమ్మారెడ్డి గారు వెల్లడించారు. వారిప్రకటన పరిశీలిస్తే, పొగాకు పరిశ్రమలో ఏర్పడిన సంక్షోభ తీవ్రతను ప్రభుత్వం ఏమాత్రం గుర్తించలేదని బోధపడుతుంది

ఢిల్లీ సమావేశం ఎందుకు జరుగుతున్నదో వివరిస్తూ ఏప్రిల్ 26 వ తేదీన ఖమ్మం మెట్టులో శ్రీ తిమ్మారెడ్డి గారు ఇలా అన్నారు :

"పొగాకు ఎగుమతి అవకాశాలను అన్ని రాష్ట్రాలకు సమానంగా పంపకంచేసే విషయం. గుంటూరులో ఒక పొగాకు ఫ్యాక్టరీని, కేంద్ర గోదామును స్థాపించే విషయం. నర్జీయా పొగాకుకు కనీస ధరలు నిర్ణయించే విషయం ఢిల్లీ సమావేశంలో చర్చింప బడతాయి."

ఢిల్లీ సమావేశం ఈ విషయాలన్నిటినీ చర్చించింది. కాని దాదాపు అన్ని విషయాలలోను మొండిచేయి చూపింది

ఇప్పటికే దేశంలో 16 సిగరెట్టు ఫ్యాక్టరీలున్నాయి కనుక. కొత్త ఫ్యాక్టరీలను స్థాపించటం ఉపయోగకరం కాదని, గుంటూరులో ప్రస్తుతం లైసెన్సులు పొందిన రెండు ఫ్యాక్టరీలు ఏ కారణంవల్లనైనా పని ప్రారంభించకపోతే ప్రభుత్వం సహకార పద్ధతిపై ఫ్యాక్టరీలను స్థాపించే విషయం ఆలోచిస్తుందని ఢిల్లీ సమావేశం నిర్ణయించింది.

నర్జీయా పొగాకుకు కనీస ధరల విషయమై ప్రస్తుతం ఏనిర్ణయం జరగలేదు. అఖిల పక్ష ప్రతినిధులతో వివరంగా చర్చలు జరపాలనే పేరుతో ఆగమ్యను ఢిల్లీ సమావేశం వాయిదా వేసింది.

ఎగుమతి కోటాను ప్రస్తుతం గోదాములలో ఉన్న నిల్వల ప్రాతిపదికపై కేటాయించాలనే సూచనరాగా, ఆ విషయమై ఆలోచిస్తామని కేంద్రవాణిజ్య మంత్రిగారన్నారట

కనీసధరల నిర్ణయం, ఎగుమతి సౌకర్యాలు, సిగరెట్ ఫ్యాక్టరీ స్థాపన. ఈ మూడూ ఆంధ్రా పొగాకుపరిశ్రమ నేడు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలు. ఈ మూడు అంశాలపైన ఢిల్లీ సమావేశం ఎట్టి నిర్ణయాలూ చేయలేదు, పొగాకు రైతులకు రెండుకోట్లరూపాయలు తక్కువ విరుగాలు గా మంజూరు చేసే విషయమై కేంద్రప్రభుత్వం హామీ ఇచ్చినట్లు మాత్రం తిమ్మారెడ్డిగారు వెల్లడించారు.

మొత్తంమీద ఢిల్లీ సమావేశం, పొగాకు పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుటలో విఫలమైందనే చెప్పాలి. ప్రతి సమస్యను 'పరిశీలన' పేరుతో వాయిదా వేయడం, ఆ 'పరిశీలన' పూర్తి అయ్యేటప్పటికి పుణ్యకాలం కాస్తా గడచిపోవటం, ప్రభుత్వ నిర్వహణలో నిత్యం జరుగుతున్న లోపం. అదే తిరిగి నేడు ప్రత్యక్షమైంది.

ఇలాంటి నిర్లక్ష్యవైఖరిని ప్రభుత్వం ప్రదర్శించినంత కాలం పొగాకు పరిశ్రమ వృద్ధి కాదు. ఉత్పత్తిదారులు, చిన్న వ్యాపారస్తులు ఈలోగా చాలా చిక్కులపాలు కావలసి వస్తుంది. ఏటా 20 కోట్ల ఆదాయాన్ని ఎగైనజు పన్ను రూపంలో సంపాదించి పెడుతున్న ఆంధ్ర పొగాకు పరిశ్రమపట్ల కేంద్ర ప్రభుత్వంఇట్టి నిర్లక్ష్యవైఖరిని ప్రదర్శించటం ఎంతైనా గర్హనీయం.

కమ్యూనిస్టుకార్యవర్గతీర్మానం

[1 వ పేజీ తరువాయి]

ప్రభుత్వం అమలు జరుపుతూంది. భూస్వాములు, ధనాఢ్యవర్గాల స్వార్థ ప్రయోజనాలకు వ్యతిరేకంగా తలపెట్టిన ఈ అభివృద్ధికర సంస్కరణలన్నిటిని ప్రతిఘటించడానికి శ్రీ ఈశ్వరాడు అక్కడి ప్రతిపక్షాలన్నీ ఇంత సందడిగోళం చేస్తున్నాయి.

ప్రభుత్వాన్ని పడదోయాలని చేస్తున్న ఈ ఆందోళనలో ప్రతిపక్ష పార్టీలు తమ చిత్తం వచ్చినట్టుగా అన్నిరకాల దౌర్జన్య పద్ధతులకు, ప్రజాస్వామ్య విరుద్ధ పద్ధతులకు దిగుతున్నాయి. వీరు మంత్రులపై దాడులు జరుపుతున్నారు. వలంటీరు దళాల పేరుతో సాయుధ గూండా దళాలను తయారుచేస్తున్నారు ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించవలసిందిగా ఉద్యోగులను బాహాటంగా రెచ్చగొడుతున్నారు. పచ్చి కులమత తత్వాలను ప్రకోపింపజేస్తున్నారు. "కుతానికి విపత్తు సంభవించింది" అని కాకిగోల మొదలు పెట్టారు. భావి పౌరులైన విద్యార్థులను ఇటువంటి దుశ్చర్యలు సాగించడానికై వినియోగించుకుంటున్నారు.

కుల, మత శక్తులకు కాంగ్రెసు అగ్రనాయకుల మద్దతు

కుల మత తత్వాలకు తాను వ్యతిరేకమనీ, మత రహిత రాజ్యాంగాన్ని బలపరుస్తామనీ చెప్పుకొనే కాంగ్రెస్ కేరళలో ఈనాడు కుల మత ద్వేషాలు రెచ్చగొట్టే ఉద్యమానికి, దౌర్జన్యచర్యలకు మద్దతు ఇస్తుండటం చాలా శోచనీయమైన విషయం.

కాంగ్రెస్ అధ్యక్షురాలైన శ్రీమతి ఇందిరాగాంధీ ఇటువంటి కులమత శక్తులను, అభివృద్ధి నిరోధకులను జాతీయ వ్యతిరేక శక్తులను ఒకతాటిమీదకు తీసుకొని రావడానికి ప్రయత్నించడం, కాంగ్రెస్ వారులు వ్యక్తిగతంగా తమ ఆధ్వర్యాన ఉన్న స్కూళ్ళను మూసివేసి ఆందోళనలో పాల్గొనవచ్చునని ప్రధాని నెహ్రూ చెప్పి స్కూళ్ళ మూసివేత ఉద్యమానికి పరోక్షంగా ప్రోత్సాహం యివ్వడం ఇంత కంటె మరేమనియం!

అంటే ఇది కేరళ కాంగ్రెస్‌వాదులు కుల, మత శక్తులతో అభివృద్ధి నిరోధకులతో చేతులుకలపడానికి ఇటువంటి దౌర్జన్య చర్యలద్వారా కేరళ ప్రభుత్వాన్ని కూలదోయడానికి కాంగ్రెస్ అధిష్టానవర్గం తన ఆమోదాన్ని ఇవ్వడం తప్ప వేరు కాదు.

అసలు సమస్య

కేరళలోని కుల, మత శక్తులు, ప్రతిపక్షాలు తలపెట్టిన కుట్రను సాగనిస్తే అది విషమ పరిణామాలు దేశంలో ఏర్పడతాయని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం భావించుతూంది. అసలు సమస్య కేరళలోని ఏవో కొద్ది స్కూళ్ళు మూతపడటం కానేకాదు. కాంగ్రెసేతర అభ్యుదయ పార్టీలు ఎన్నికలలో విజయంపొందితే, ప్రభుత్వాలకు ఏర్పరచడానికి చట్టరీత్యా ప్రజాస్వామ్యరీత్యా పరిపాలనను నిర్వహించుతూ అభివృద్ధికర సంస్కరణలను అమలుజరుపడానికి అవకాశం ఉందా లేదా? అన్నదే సమస్య.

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలదోయడానికి అక్కడ అభివృద్ధి నిరోధక శక్తులన్నీ ఒక్కుమ్మడిగా పట్టబిరుద్ధమైన, అక్రమమైన పద్ధతులను ఈనాడు దిగుతున్నాయి. రాష్ట్రంలో శాంతి భద్రతలను భంగం చేయడానికి, అసాధారణ పరిస్థితులను తీసుకురావడానికి యత్నిస్తున్నాయి. కాంగ్రెస్ అధిష్టానవర్గం కూడా, ఇందుకు ముద్దతిస్తోందంటే, పరిపాలించే హక్కు, అర్హత కాంగ్రెసుకు తప్ప కాంగ్రెసేతర అభ్యుదయ పక్షాలవారికి లేదనటమే.

కాంగ్రెసేతర అభ్యుదయపక్ష మేతైనా అధికారంలోకివస్తే సక్రమపద్ధతిద్వారా గాని, అక్రమ పద్ధతి ద్వారాగాని దానిని పడద్రోయ వచ్చునని అది భావించుతోందన్నమాట.

అందుచేత కులతత్వవాదులు, అభివృద్ధి నిరోధకులు కుట్రలను భగ్నం చేయడానికి, కేరళ ప్రభుత్వ రక్షణకూ, తద్వారా ప్రజాస్వామ్య రక్షణకు సమయత్నం కావలసిందిగా ప్రజలందరకుఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం విజ్ఞప్తి చేస్తోంది. కేరళలో స్కూళ్ళు మూతపడకుండా అక్కడ అశాంతి పరిస్థితులు కల్గకుండా చూడవలసిందని విద్యావేత్తలకు, ఉపాధ్యాయులకు విద్యార్థులకు కార్యవర్గం విజ్ఞప్తిచేస్తోంది.

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం అమలు జరుపనున్న భూసంస్కరణలను ఇతర అభివృద్ధికర సంస్కరణలను బలపరచవలసిందిగా రైతాంగానికి, వ్యవసాయ కార్మికులకు గ్రామీణ పేదప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తోంది.

ప్రజాస్వామ్య విధానాన్ని, అభివృద్ధికర సంస్కరణలను, పరిపాలిజాన్ని బలపరచే ప్రజానీకమంతా అసమ్మతి సభలుజరిపి కేరళ ప్రతిపక్షాలు అవలంబిస్తున్న ఎత్తుగడలకు నిరసన తెలుపవలసిందిగాను కేరళ ప్రభుత్వానికి తమ అండదండలను తెలుపవలసిందిగాను ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం విజ్ఞప్తి చేస్తోంది.

రాష్ట్రంలో పార్టీ యూనిట్లన్నీ పెంటనే సన్నద్ధం కావాలని కేరళ ప్రభుత్వాన్ని బలపరుస్తూ పెద్దయెత్తున ప్రదర్శనలు, సభలు, సమావేశాలు జరుపవలసిందనీ, ఎడతెగని ప్రచారం చేయవలసిందనీ, కార్యవర్గం ఆదేశించుతోంది.

కార్యవర్గ సమావేశ విశేషాలు

హైద్రాబాద్, మే 16

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం 12 వ తేదీనుండి 15 వ తేదీవరకు ఇక్కడ సమావేశమైంది. శ్రీ పెద్దిరెడ్డి రామారావుగారు అధ్యక్షత వహించారు. సమావేశంలో భూసంస్కరణల వారోత్సవ కార్యక్రమాన్ని సమీక్షించారు.

కేరళ పరిస్థితిపై కేంద్ర సెక్రటేరియట్ సభ్యులు శ్రీ బసవపున్నయ్యగారు నివేదిక యిచ్చారు. వచ్చే ప్రదేశ్ సమితి సమావేశం జూన్‌లో చిట్టినలలో జరపడానికి నిర్ణయించారు.

(వి. వి.)

వ్యవసాయశాఖ పథకాలన్నింటికి డబ్బు మంజూరు

హైద్రాబాద్, మే 16

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ తలపెట్టిన ఇందుమీంద అన్ని పథకాలకు ప్రభుత్వం డబ్బు మంజూరు చేసిందని మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు నేడు పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెలియచేశారు నవంబరు ఆఖరువరకు పథకాలకు డబ్బును జారీచేయకుండా ఉండే అలవాటును తప్పించి తామీవిధంగా చేశామనీ ఈ నెలాఖరులోగా ముఖ్యమైన అన్ని పథకాలకు డబ్బు లభించి ఉండాలని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని 20 జిల్లాల్లోను విత్తనాల క్షేత్రాలను నెలకొల్పడానికి చర్యలు తీసుకున్నామనీ, రెండుమూడు వందల ఎకరాలు గల క్షేత్రాలను తీసుకొని వాణిజ్యపరిశోధన, ఫల, పుష్ప పరిశోధనకూడ జరిపిస్తున్నామని అన్నారు.

రాష్ట్రంలో మరొక వ్యవసాయ కళాశాల నిర్మించే అవకాశం కలదనీ, హైద్రాబాద్, బాపట్లలలో ఉన్న కళాశాలలు సరిపోవనీ అన్నారు.

వ్యవసాయ దారులకు ఎరువులను మార్కెటింగ్ సహకార సంఘాల ద్వారా సరఫరా చేయాలన్న ప్రతిపాదనకు తమ ఆమోదం తెలిపారు.

(వి. వి)

నిజాం చక్కెర ఫ్యాక్టరీలో దొంగతనం

హైద్రాబాద్, మే 15

నిజాంచక్కెర ఫ్యాక్టరీలో 30 వేల రూపాయల ఖరీదుచేసే ఇనుపదూలాలు, తురికొన్ని యితరవస్తువులు దొంగతనం జరిగింది.

కొత్తపేట ఉప ఎన్నిక తేదీలు

హైద్రాబాద్, మే 14

తూర్పు గోదావరిజిల్లా కొత్తపేట నియోజక వర్గంనుండి జరిగే ఉప ఎన్నిక పోలింగు మే 31 వ తేదీన జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ రెండవ రుతుసభ మూడవ రోజు సమావేశం నేడిక్కడ జరిగింది. ఈ సమావేశంలో ఆహార సమస్యపై ప్రవేశపెట్టిన తీర్మానంపై సుదీర్ఘమైన చర్చ జరిగింది.

మాట్లాడిన పదిమంది ప్రతినిధులు ప్రభుత్వ ధరల విధానాన్ని తీవ్రంగా విమర్శించారు. ధరల పెరుగుదల లేనే లేదనే మంత్రి తిమ్మారెడ్డి వాదనను అంతా ఖండించారు.

ధాన్యం వ్యాపారాన్ని ప్రభుత్వమే తీసుకోవాలని, కౌకిడిపోలు స్థాపించాలని తీర్మానం కోరింది.

కాని కొంతమంది ప్రతినిధులు గత 3 సంవత్సరాలుగా ప్రజానీకం, ముఖ్యంగా కార్మికవర్గం ధరలపెరుగుదల గురించి పెద్దయెత్తున ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం చీకుకుట్టినట్లు కూడా భావించటంలేదని, కాబట్టి అంతకన్నా వైస్థాయిలో పోరాట స్వరూపం వుండాలని సూచించారు.

ముఖ్యంగా హైద్రాబాదు నగరంలో విజయవాడలోకన్నా బస్తాకు 12 రూపాయలు ఎక్కువ అమ్ముతూ కార్మికుల పరిస్థితులను మరింత దుర్భరం చేస్తున్న విషయాన్ని హైద్రాబాదు ప్రతినిధి శ్రీ కె. ఎల్. మహేంద్ర తెలియచేశారు.

అటు పండించే రైతుకు, ఇటు కార్మికునకుకూడా లాభంలేకుండా కొంతమంది దళారీల మధ్య లాభాలు చేసుకోవటాన్ని అంతా నిరసించారు

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య తదితరులు మాట్లాడుతూ ఈ సమస్యపై కార్మికవర్గం ముందు దారితప్పితే మిగతా ప్రజలంతా వారు చూపిన మార్గాన తప్పకుండా వస్తారనీ, కాబట్టి ధరల తగ్గుదలకు జరిగే పోరాటంలో కార్మికవర్గం ప్రముఖపాత్ర వహించాలనీ అన్నారు.

ఆ. ఇ. ట్రే. యూ. కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ పి. రామమూర్తి ఈ సమస్యపై మాట్లాడుతూ ధరల విషయంలో కేంద్ర, ఆంధ్ర ప్రభుత్వాలకు మధ్య వెగ్గలేడా ఏమీ లేదన్నారు. కేరళకు ధాన్యం పంపుతున్నామనే తెరచాటున, బొంబాయి తదితర రాష్ట్రాలకు చాటుమాటుగా చేరవేస్తున్న ప్రయత్నాలను శ్రీ రామమూర్తి విమర్శించారు.

ఈ తీర్మానంపై ఒక గంటసేపు వైగా చర్చ జరిగింది, పదిమందికిపైగా ప్రతినిధులు చర్చల్లో పాల్గొనటం, కార్మికుల్లో ధరల పెరుగుదల గురించిన ఆందోళనను వ్యక్తంచేసింది.

కార్మికవర్గం నిరవధికంగా ధరలతగ్గుదలకు ఆందోళనను సాగించాలని, ఈ ఆందోళనను దృష్టిలోవుంచుకొని యీ పోరాటం ఏర్పరూపం తీసుకోవాలో, సమ్మెలుకూడా సాగించవలసి వస్తుందేమో ఆలోచించమని కార్యనిర్వాహక వర్గాన్ని కోరుతూతీర్మానంచేయబడింది.

నెల్లూరులో ఆహారధాన్యాల ధరల తగ్గుదల చేయాలని చేసిన ఆందోళన సందర్భంలో చేసిన కాల్పులను నిరసిస్తూ, చనిపోయిన వారికి సానుభూతి తెలియచేశారు.

తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

తదనంతరం ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మగ్దూం మొహియుద్దీన్ చైనా - భారతదేశాల మధ్య మైత్రిని గురించి ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

చైనా - భారతదేశాల స్నేహ సంబంధాలలో ఇటీవల టిబెట్ ఘటనవలన చర్చల సందర్భంలో ఏర్పడిన వస్తానికి మహాసభ నివారం వెలిబుచ్చింది.

టిబెట్ సమస్య అనేది చైనా ఆంతరంగిక సమస్యగా పరిగణిస్తూ, టిబెట్‌లోని అభివృద్ధినిరోధకుల తిరుగుబాటును అణచివేయటంపట్ల హర్షం వెలిబుచ్చింది.

భారత-చైనాదేశాలమధ్యసౌహార్ద్ర, మిత్రత్వ సంబంధాలు నెలకొల్పటానికి ఈ రెండుదేశాలు కృషిచేయాలని మహాసభ కోరింది. ఈ మైత్రికి కృషిచేయాలని ప్రతినిధులను మహాసభ కోరింది.

కార్యదర్శి రిపోర్టుపై చర్చ ప్రారంభమైంది.

క్రుశ్చేవ్‌కి లెనిన్ శాంతిపతకం

మాస్కో, మే 16

సోవియట్ ప్రధాని నికిటా క్రుశ్చేవ్‌కి 1958 వ సంవత్సరపు లెనిన్ శాంతి పతకాన్నీ, దానికి సంబంధించిన నిధులు పత్రాన్నీ నేడు క్రెమ్లిన్‌లో జరిగిన ఒక సభలో అందజేశారు. లెనిన్ శాంతిబహుమతి సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ డిమిత్రీ స్కోబెల్ట్సిన్ క్రుశ్చేవ్‌కి వీటిని బహూకరించారని 'టాస్' వార్తాసంస్థ తెలిసింది.

స్టాక్‌హోమ్ ప్రపంచశాంతిసమితిలో పాల్గొన్న భారత, అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, జపాన్, యెమెన్‌లోని దేశాల ప్రతినిధులు కూడా ఈ బహుమతి ప్రదానోత్సవంలో పాల్గొన్నారు.

1958 వ సంవత్సరానికి ప్రముఖ బ్రిటిష్ రచయిత, ప్రపంచశాంతి సమితి కార్యవర్గ సభ్యుడూ అయిన ఐవర్ మాంటాగ్. అమెరికన్ నీగ్రో శాస్త్రవేత్త విలియమ్ డూబోయిస్, తూర్పు జర్మనీ కార్మికనాయకుడు ఆటో బూష్విట్జ్, గ్రీకు రచయిత జోస్టాస్ వర్మాలిస్‌లకుకూడా లెనిన్ శాంతి బిరుదు పతకాలు నిచ్చారు.

శిఖరాగ్ర సమావేశం బ్రిటిష్, అమెరికన్ దృక్పథాలమధ్య వైరుధ్యం

జెనీవా, మే 16

శిఖరాగ్ర సమావేశం తప్పకుండా జరిగితీరాలనేఅభిప్రాయాన్ని అమెరికా ప్రభుత్వం వెలిబుచ్చలేదనీ, ప్రస్తుత విదేశాంగ మంత్రుల సమావేశంలో స్పష్టమయిన అభివృద్ధి లేకపోతే శిఖరాగ్ర సమావేశానికి అమెరికా ప్రభుత్వం అంగీకరించదనీ, ఇక్కడి అమెరికా ప్రతినిధివర్గ ఉన్నతోద్యోగి ఒకరు పత్రికా విలేఖరులకు తెలిపారు. ప్రస్తుత విదేశాంగ మంత్రుల సమావేశం పూర్తిగా విఫలమయితే, శిఖరాగ్ర సమావేశం జరుగుతుందని తమ ప్రభుత్వం భావించడంలేదని కూడా ఆతన్నాడు.

ఈ విషయమై బ్రిటిష్, అమెరికా ప్రభుత్వాల వైఖరులమధ్య వైరుధ్యం పొడనూపిం దనేందుకు ఈ ఉద్యోగి మాటలు తొలిసూచన అని పరిశీలకులు పరిగణిస్తున్నారు.

ప్రస్తుత విదేశాంగమంత్రుల సమావేశం జయప్రదమయినా కాకపోయినా ఈ వేసవిలోనే శిఖరాగ్ర సమావేశం జరగాలన్నది బ్రిటిష్ ప్రభుత్వ నాయకుల వైఖరి అనేది సువిదితం.

ఒకవేళ ప్రస్తుత విదేశాంగమంత్రుల సమావేశం విఫలమయినట్లయితే, ఆ వైఫల్యమే శిఖరాగ్ర సమావేశం తప్పకుండా జరగాలనడానికి బలమైన వాదన కాగలదని బ్రిటిషువారి దృక్పథం అని కూడా పరిశీలకులు తెలుపుతున్నారు.

సమస్తిపురావర్గ ఒక గ్రామంలో మూడేళ్ళ తరువాత ఇంటికి చేరుకున్న ఒకవ్యక్తి ఆనాడే పెరుగాలికి మర్రి నెట్టువిరిగి తన ఇంటిమీద కూలడంవల్ల చనిపోయాడు.

ధరల పెరుగుదలపై నిరంతరాందోళన

అవసరమని ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు తీర్మానం

(విశాలాంధ్ర విలేఖరి)

గుంటూరు, మే 17

రోజురోజుకు పెరుగుతున్న ఆహారధాన్యాల ధరల తగ్గుదలకోసం కార్మికవర్గం నిరవధికంగా ఆందోళన చేయాలని కోరుతూ ఇక్కడ జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ మహాసభ తీర్మానించింది.

తాలూకా కాంగ్రెస్ అధ్యక్షునిపై కమ్యూనిస్టు విజయం

మధిర, మే 16

ఖమ్మంజిల్లా మధిర తాలూకా ఇల్లూరు గ్రామపంచాయితీ ఎన్నికలలో తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దుగ్గినేని వెంకయ్య పై కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ దామా బసయ్య విజయం సంపాదించారు. ఈ నెల 15 వ తేదీన ఈ ఎన్నిక జరిగింది. మొత్తం 8 స్థానాలలో కాంగ్రెస్‌కు ఒక్క స్థానం మాత్రమే వచ్చింది. మిగిలిన ఏడుస్థానాల్లో కమ్యూనిస్టులకు నాలుగు స్థానాలు, స్వతంత్రులకు 3 స్థానాలు వచ్చాయి.

భారత ప్రభుత్వ ప్రతినిధి వర్గానికిమాస్కోలో విందు

లండన్, మే 16

భారత ఉప్పుకాగితపులమంత్రి శ్రీసర్వజ్ఞ సింగుకు సోవియట్ ప్రధాని స్వాగతమిచ్చారు.

వారిద్దరి మధ్య సంభాషణలు సాగినవి. సంభాషణలపుడు మాస్కోలో భారత రాయబారి కె. పి. ఎస్. మీనన్ కూడా వున్నారు.

సోవియట్ విదేశ ఆర్థిక సంబంధాల వైశాల్యాన్ని భారత ప్రతినిధివర్గానికి విందు ఏర్పాటు చేశారు.

ఆంధ్ర యూనివర్సిటీ ఇంటర్ పరీక్షా ఫలితాలు

బాపట్ల, మే 15

ఆంధ్ర యూనివర్సిటీవారు 1959 మార్చి ఏప్రిల్ నెలలలో జరిపిన ఇంటర్‌మీడియట్ పరీక్షలలో ఈ దిగువ రిజిష్టరు నెంబర్లు కలవారు ఉత్తీర్ణులయ్యారు.

ఫస్ట్‌క్లాస్ : 390 754 767 1033 1916 2981 3470 4654 5029.

సెకండ్‌క్లాస్ : 244 883 86 91 752 55 62 66 69 1038 39 44 60 61 326 27 526 44 46 915 17 18 20 21 23 2337 48 965 72 3468 718 846 4187 200 510 645 5088 73 86 420 24 54 59 68.

పార్టు I

8 9 12 16 21 29 30 33 34 36 నుండి 40 42 43 48 54 60 73 74 78 80 84 85 94 95 105 08 234 37 38 40 42 43 48 49 53 54 57 58 63 64 65 68 77 78 85 86 95 నుండి 98 300 01 03 06 13 16 17 80 88 97 98 99 409 11 13 19 25 27 38 41 45 50 54 55 56 59 60 61 63 65 66 67 69 72 75 78 81 82 85 87 88 90 91 92 94 96 97 98 501 నుండి 05 18 నుండి 22 30 34 35 36 39 41 45 48 నుండి 52 54 56 61 62 63 66 75 77 749 57 59 60 64 65 70 72 75 77 82 83 85 88 91 94 95 96 98 99 800 01 02 04 06 09 10 11 13 15 16 17 19 20 22 24 25 26 29 40 43 45 46 48 51 52 59 60 63 64 68 70 73 77 82 87 89

1024 25 32 36 43 45 నుండి 48 50 57 58 62 63 73 75 నుండి 78 80 89 94 96 97 103 07 08 09 11 12 18 22 28 29 40 42 43 47 నుండి 52 56 నుండి 63 65 70 72 76 79 80 82 87 90 323 37 38 43 47 61 69 99 408 12 13 20 21 22 24 28 29 36 40 45 525 32 34 37 45 52 53 56 61 66 68 71 72 76 82 84 86 90 96 99 600 20 22 23 24 27 నుండి 30 32 35 37 నుండి 43 45 47 50 51 53 55 56 57 888 919 26 33 37 49 53 58 62 74 81 82 86 89 90 94 97.

2001 03 07 09 11 16 17 22 45 47 48 50 53 55 56 58 నుండి 61 66 69 70 71 75 76 83 86 92 93 97 98 305 08 09 10 12 17 19 23 24 27 నుండి 33 35 39 40 43 45 46 47 49 50 55 57 61 62 68 74 79 83 84 95 97 401 నుండి 04 03 09 16 17 18 25 28 33 35 41 45 48 54 55 56 68 70 72 76 77 79 82 83 87 88 91 94 99 500 01 04 06 12 నుండి 15 20 22 25 27 28 36 38 41 62 68 73 75 76 800 01 10 నుండి 13 26 28 నుండి 31 43 57 62 64 66 68 నుండి 71 77 78 82 85 88 963 67 68 71 77 82 83 92 96.

3001 02 03 09 10 12 13 15 16 23 37 61 65 67 69 72 73 75 78 79 80 82 87 88 89 93 96 97 99 100 02 04 249 52 54 55 57 61 64 66 నుండి 70 74 76 79 80 84 87 నుండి 91 93 94 96 97 300 01 02 04 05 19 21 22 24 27 29 30 31 32 39 40 44 49 52 53 54 56 455 56 57 59 60 64 71 72 74 76 నుండి 79 92 94 95 96 98 99 500 04 07 10 14 16 20 24 25 28 30 31 33 34 38 39 42 45 47 48 50 653 56 57 66 87 90 716 19 22 24 26 నుండి 30 39 44 48 49 59 63 845 49 56 57 66 67 70 72 75 76 77 80 84 86 94 98 905 12 25 27 28 29 35 40 46 50 51 67 69 నుండి 80 83 84 85 88 89 93 94 96 97 98.

4001 02 09 180 81 82 84 86 90 91 95 98 203 04 07 08 09 13 17 18 21 36 39 40 41 45 46 309 నుండి 15 18 19 20 23 24 27 28 34 35 40 42 45 47 53 56 57 61 63 64 77 79 86 88 A 91 92 95 97 99 402 504 06 08 11 12 13 16 17 23 23A 25 26 27 29 30 31 32 35 38 నుండి 41 45 46 47 49 50 51 53 55 నుండి 59 61 62 65 66 613 15 31 35 37 53 56 నుండి 59 61 66 నుండి 69 71 72 75 81 94 96 701 03 04 08 10 18 22 26 నుండి35 37 38 42 43 44 61 62 65 67 68 72 73 85 90 91 93 94 95 98 800 03 04 05 08 09 15 21 22 24.

5028 39 47 49 50 52 62 63 64 67 68 70 72 78 79 81 82 84 85 88 92 95 99 100 02 09 14 17 26 27 35 36 40 42 43 48 49 54 61 63 81 83 84 87 88 89 90 95 96 200 02 04 07 08 09 14 15 17 18 20 21 22 25 423 25 26 27 39 41 42 46 47 49 50 52 53 55 57 60 62 67 69 నుండి 72 77 నుండి 80 83 86 నుండి 89 91 నుండి 500 07 10 13 15 19 20 నుండి 23 25 26 29 32 39 42 44 52 53 55 56 59 60 62 63 64 67 68 69 71 73 74 75 78 81 83 84 85 90 92 95.

పార్టు II

1 3 4 6 7 9 10 11 12 15 16 18 19 21 22 24 25 68 69 71 72 111 12 14 16 230 31 34 39 40 42 43 45 48 49 51 52 53 87 88 89 90 91 318 84 88 89 95 97 98 99 410 11 14 20 21 25 508 12 13 15 16 747 49 51 53 56 57 60 64 70 71 72 73 75 76 77 78 82 83 87 854 55 56 58.

1031 40 43 46 48 50 నుండి 59 62 63 68 71 72 73 75 134 36 38 92 93 95 96 97 98 200 322 23 28 29 31 33 35 36 38 42 43 47 401 02 46 528 29 30 31 34 35 37 39 40 42 45 47 50 51 52 53 54 56 58 59 60 61 64 66 68 612 13 15 17 58 59 60 61 878 86 89 90 912 14 19 24 28 29 30 31 33 35 36 37 38 41 49 50.

2024 27 30 33 37 39 40 41 96 97 100 299 303 04 06 08 09 10 12 19 21 22 23 24 29 31 32 33 35 36 38 39 40 41 43 44 45 47 50 457 61 62 64 545 48 50 51 63 65 66 68 70 74 76 79 84 847 48 50 51 90 962 63 67 68 69 70 71 73 77 82 83 85 నుండి 96.

3055 నుండి 60 112 248 53 55 56 59 62 64 65 316 18 454 55 56 57 58 64 71 517 18 19 54 నుండి 59 654 55 56 57 60 716 17 19 22 24 26 28 69 70 71 73 842 45 48 49 54 57 58 62 63 64 66 68 నుండి 79 81 82 83 954 55 60 62.

4012 నుండి 16 183 84 85 86 88 నుండి 96 98 99 201 04 26 27 49 50 51 308 09 11 12 14 15 16 17 19 20 21 22 24 26 67 68 405 06 504 07 11 14 15 16 19 42 67 612 14 16 23 35 47 48 57 58 59 61 68 69 71 72 73 78 79 81 82 83 84 745 46 50 54 829 30 32 35 36.

5028 30 32 37 47 49 50 51 52 53 56 57A 58 59 61 62 63 64 67 68 72 74 75 78 79 80 81 83 88 92 94 95 96 99 166 67 68 69 228 30 31 32 37 419 22 23 26 28 39 42 45 నుండి 50 52 55 57 58 60 61 62 64 66 67 69 71 72 73 76 77 534 35 600 01 02 03 05 08 09 10.

పార్టు III

42 43 48 58 60 69 70 118 19 24 25 28 30 41 47 59 63 65 67 69 70 74 76 79 85 92 95 96 98 99 201 06 10 11 12 13 16 19 21 23 24 26 27 28 36 87 92 331 37 55 57 58 63 64 68 69 72 73 75 78 79 436 38 41 45 50 54 67 72 82 85 92 98 501 03 04 12 86 90 601 02 03 04 09 12 16 17 19 22 25 26 27 28 35 40 41 46 47 48 49 51 52 54 61 64 70 72 76 77 78 81 82 85 86 87 89 91 92 93 95 96 704 05 06 11 14 17 19 24 25 26 27 31 33 35 36 37 39 40 41 42 43 44 96 801 10 11 15 25 45 54 56 58 97 901 02 03 04 11 12 22 26 36 42 44 45 46 47 49 51 53 54 60 67 69 70 73 74 75 78 86 88 89 91 93 95 96

1001 02 03 06 14 15 17 19 94 109 18 28 34 36 38 214 17 18 19 20 22 25 26 30 32 36 44 46 48 51 53 58 69 73 74 75 76 77 78 83 91 98 99 300 03 10 11 12 13 29 32 60 64 69 75 77 79 84 89 99 401 48 50 51 56 58 59 60 61 63 72 73 76 77 81 87 89 90 91 95 98 502 03 09 11 15 17 19 20 28 24 30 32 71 81 85 96 612 15 18 64 65 66 68 72 78 82 85 98 709 14 18 25 30 32 36 37 39 42 45 50 51 53 55 56 57 60 67 69 72 80 83 84 86 93 95 96 97 98 800 02 12 18 19 20 23 26 31 32 34 37 38 43 45 47 52 55 56 59 60 62 64 65 67 70 71 77 86 91 98 901 02 06 12 14 24 29 53 58 62 74 80 82 84 89 90 94 95.

2009 11 13 16 17 22 23 32 నుండి 41 103 06 13 16 21 23 24 25 26 29 31 36 38 40 41 42 46 53 56 57 58 62 66 67 70 76 77 78 82 89 94 97 98 99 203 07 08 10 11 12 15 20 21 22 24 25 33 35 36 37 39 40 41 42 43 44 47 52 54 57 58 59 62 67 69 70 71 73 77 78 79 80 81 82 84 86 87 91 92 95 97 395 404 16 21 43 46 48 61 553 54 67 68 71 78 89 91 92 98 602 05 23 31 34 47 49 52 65 69 74 77 78 82 83 85 87 91 96 98 700 01 02 03 09 15 18 19 21

భారత్ ట్యుటోరియల్ కాలేజి

2 వ లైన్ - 10 వ అడ్డరోడ్డు — బ్రాడీపేట - గుంటూరు.

మెట్రిక్ (జూనియర్ & సీనియర్), యస్. యస్. యల్. సి., ప్రీ యూనివర్సిటీ. ఇంటర్ తరగతులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ యివ్వబడును.

హాస్టలేతర కలదు * స్త్రీలకు ప్రత్యేక సదుపాయములు

అడ్మిషన్లు : 1–6–59 నుండి తరగతుల ప్రారంభం : 16–6–59 నుండి

వివరములకు : ప్రిన్సిపాల్.

నాగార్జున ట్యుటోరియల్ కాలేజి

సర్వాపురపేట - గుంటూరు జిల్లా

S. S. L. C. (మార్చి, అక్టోబరు). మెట్రిక్ (మార్చి, సెప్టెంబరు) జూనియర్ & సబ్ జూనియర్ పరీక్షలకు, ప్రీయూనివర్సిటీ. ఇంటరు పరీక్షలకు అనుభవజ్ఞులైనవారిచే శిక్షణ ఇవ్వబడును. హాస్టలు వసతి కలదు. ప్రాస్పెక్టసును నేడే వ్రాయండి.

వి. శ్రీ రాములు, M. A; L. T. ప్రిన్సిపాల్. బి. పి. మల్లయ్య, (మేనేజింగు డైరెక్టర్)

ఫోన్ : 517 గ్రామ్స్ : ట్యుటోరియల్

ఆంధ్ర ట్యుటోరియల్ కాలేజి

పి. బి. నెం. 69 — రైలుపేట — గుంటూరు.

పునః ప్రారంభం : మే 27, 1959.

B. A., B. Sc., B. Com., Intermediate, Pre-University, Pre-Profession, S. S. L. C. and Matriculation.

ఫిజిక్స్, కెమిస్ట్రీ, జు ఆలజీ, బేటరేటరీలు కలవు.

వివరములకు 8 న. పైలా బిళ్ళలు పంపవలెను.

చరుర్వేదుల మల్లిఖార్జునరావు, ప్రిన్సిపాల్.

జనతా కాలేజి, గుంటూరు - 1.

[M.C.I.A. (లండన్) డి. కాం. బి. కాం (ఢిల్లీ) పరీక్షలకు కేంద్రము]

గొప్పఉన్నతాధికారులుగల భారతప్రభుత్వమువారి రిజిస్టర్డ్ కాలిచిన కాస్ట్ అండ్ వర్క్స్ అకౌంటంట్సు A. C. W. A. (లండన్) M. C. I. A. (లండన్); A. I. C. W. A. (ఇండియా) కోర్సులకు శిక్షణకు దరఖాస్తులు కోరబడుచున్నవి. S. S. L. C., H. S. C. మెట్రిక్ ప్యాసయిన వారుగాని పి. యు. సి. ఇంటర్, బి. ఏ. బి. యస్.సి. బి. కాం ప్యాసయిన (తప్పిన) వారుగాని చదువ నర్హులు.

S. S. L. C. మెట్రిక్ తప్పినవారుగూడ డి. కాం (ఢిల్లీ) చదువ వచ్చును. మెట్రిక్, S. S. L. C. పి. యుసి., ఇంటర్, బి. ఏ, బి కాం (ఆంధ్ర) తరగతులకు శిక్షణ ఇవ్వబడును. స్త్రీలకు ప్రత్యేకవసతులు గలవు.

వివరములకు, దరఖాస్తు ఫారములకు రూ 1/- M. O. పంపవలెను.

పునఃప్రారంభము : 11-6-59 డాక్టర్ జె. బి. యస్. రావు, ప్రిన్సిపాల్.

ఫోన్ : 875

విజయ ట్యుటోరియల్ కాలేజి

ప్రకాశం రోడ్ — విజయవాడ.2.

ఈ క్రింది పరీక్షలకు శిక్షణ యివ్వబడును.

ఆంధ్ర & వెంకటేశ్వర

బి. ఎ., బి. యస్. సి., బి. కాం., ఇంటర్, పి. యు. సి., మెట్రిక్ & యస్. యస్. యల్. సి.

ప్రీ మెట్రిక్ తరగతులు 5 వ తరగతినుండి 5 వ ఫారం వరకు. చేదా రేటరీ, హాస్టలు వసతులు కలవు. దరిచేరుట ప్రత్యేక తరగతులు; ప్రదు శిక్షణ - అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ప్రత్యేక శ్రద్ధ - మంచి ఫలితములు.

పునః ప్రారంభము — 8–6–59 నిబంధనావలి నాల్గు అణాలు.

యల్. చిరంజీవిరావు, ఎం. ఏ, - ప్రిన్సిపాల్.

జయంతి ట్యుటోరియల్ కాలేజీ

నెం. 48, జోసెఫ్‌రోడ్డు, పుదుపేట, మద్రాసు - 2.

(Phone: 84773)

జయంతి కాలేజీలో జయం నిశ్చయం

గత సెషన్ల అతులిత ఫలితం

అనేకమంది డిస్టింక్షనులతో ఉత్తీర్ణులు

మ్యాసు. ఆంధ్రా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయముల ఉన్నత విద్యలో ఉత్తమ శిక్షణ కాలేజీ ప్రొఫెసర్లు - అనేక సంవత్సరాల అనుభవంలో ఆరితేరిన అధ్యాపకులు. మాటలు వేయునేల :- రాష్ట్ర విద్యా పీఠము

విద్యార్థుల కల్పవృక్షము - విసరా ఆంధ్రా !

ఈ క్రింది పరీక్షలకు చదివేవారికి సలక్షణమైన శిక్షణ :

(I) Pre University, (II) Interemdiatte; (III) B. A., (IV) B. Sc.,

సకల యంత్రసాధన రసాయన సంయుక్తగం బేటరేటరీ స్వగృహంలో సాటిగా సర్వ సౌకర్యములగల హాస్టలు

1959 సం॥ సెప్టెంబరు పరీక్షలకు

1-6-59 నుంచి క్లాసులు ప్రారంభం

"తాము మించి చేయదగ దెట్టిరాక్షస్యంబు"

వెళ్ళునో దరఖాస్తు పంపండి.

25 న. పైసా పోస్టు బిళ్ళ పంపినవారికి రాబోవు సూర్యుని సమగ్ర వివరములతో ప్రాస్పెక్టస్ పంపబడును.

జయంతి లక్ష్మీనారాయణ, ఎం. ఏ., ప్రిన్సిపాల్.

యిడెడ్ పాఠశాలలను ప్రభుత్వానికి వశపర్చండి

కడపజిల్లా ఉపాధ్యాయ ఫెడరేషన్ మహాసభ విజ్ఞప్తి

[విశాలాంధ్ర విలేఖరి]

పులివెందుల, మే 13

ఎయిడెడ్ పాఠశాలలను స్వాధీనం చేసుకొనుటకు ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని అభినందిస్తూనూ, మేనేజర్లందరూ స్వచ్ఛికంగా పాఠశాలలను స్వాధీనం చేయాలని విజ్ఞప్తి చేస్తూనూ ఇక్కడ జరిగిన కడపజిల్లా ఉపాధ్యాయ ఫెడరేషన్ వీడవ వార్షికసభలో తీర్మానించారు.

ఈ మహాసభ అనాకాళమ్మ నరేంద్ర హయ్యర్ ఎలిమెంటరీస్కూలు ఆవరణలో యీనెల 9, 10 తేదీల్లో జరిగింది. నరేంద్రమహర్ పేరుతో ప్రధానద్వారం వద్ద పెద్ద ఆర్చి నిర్మించారు. రెండవ గేటుకు అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు, మూడవ గేటుకు తిలక్ పేరు పెట్టారు. మహాసభా ప్రదేశాన్ని రంగు రంగుల కాగితాలతోనూ, ఉపాధ్యాయుల కోర్కెలు తెలిపే నినాదాలతోనూ నక్కగా అలంకరించారు.

9 వ తేదీ ఉదయం ఉపాధ్యాయ పతాకాన్ని ప్రముఖ విద్యాసేవకుడు శ్రీ సి. వెంకటరెడ్డిగారు ఆవిష్కరించారు. ఆ తర్వాత జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ కె. నాగమునిగారి అధ్యక్షతను ప్రతినిధుల సభ ప్రారంభమైంది. జిల్లా టీచర్ల గిల్డు కార్యదర్శి శ్రీ జి. వెంకటసుబ్బయ్యగారు సభను ప్రారంభిస్తూ పేకమిటి రిపోర్టుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో వచ్చిన విజయాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని చెప్పారు. అధ్యక్షులు ప్రసంగిస్తూ విద్యారంగంలో ఫెడరేషన్ కృషి, సాధించిన విజయాలను సమీక్షించారు.

జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వెంకటసుబ్బయ్యగారు నివేదిక నూ, జమాఖర్చులను ప్రవేశపెట్టారు. చర్చల అనంతరం ఇవి ఏకగ్రీవంగా ఆమోదింపబడినాయి.

రాత్రి 9 గంటలకు సరస్వతీపుత్ర శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు గారి అధ్యక్షతను వైజ్ఞానిక సభ జరిగింది. కడపజిల్లా టీచర్స్‌గిల్డు అధ్యక్షులు శ్రీ వై. వి. సుబ్బయ్యగారు సభను ప్రారంభించారు. అధ్యక్షులవారు ప్రజల కర్థమయ్యే భాషలలో ప్రాసేదేశకమైన సాహిత్యమని జాతి సమస్యలను అర్థంచేసుకుంటూ వాని కనుగుణ్యంగా రచనలు సాగించడమే నేటి రచయిత కర్తవ్యమని చెప్పారు. యువకవి శ్రీ వై. సి. వి. రెడ్డిగారు అధ్యక్ష ప్రారంభకులను సభికులకు పరిచయం చేశారు.

10 వ తేదీ ఉదయం జరిగిన ప్రతినిధుల సభలో తీర్మానాలపై సుదీర్ఘ చర్చలు జరిగినవి. కొన్ని సవరణలతో తీర్మానాలు మోదింపబడినవి. శ్రీ వి. విజయరామరాజు అధ్యక్షులుగ శ్రీ వారు సుబ్బన్న ఉపాధ్యక్షులుగ శ్రీ జి వెంకటస్వ ప్రధాన కార్యదర్శిగ, శ్రీ కె. నాగముని కార్యదర్శిగ మరి 11 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

10 వ తేదీ మధ్యాహ్నం శ్రీ వై. సి. వి. రెడ్డి, శ్రీ డి. శౌరిరెడ్డి, శ్రీ నరేంద్రభూపాలరెడ్డిగార్ల అధ్యక్షతను ఉపాధ్యాయుల హక్కులు - బాధ్యతలు అన్న అంశంపై పత్రస్పర్ధ పోటీ జరిగింది. ఈ పోటీలలో శ్రీ సి. ఎర్రకలరెడ్డి, (ఏటూరు) శ్రీ టి. వి. చలపతి (కడప) శ్రీ సి. వెన్నపరెడ్డి రామచంద్రు (పులివెందుల) గార్ల క్రమము ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందినారు. "ఆకర్ష పాఠశాలలు" అన్న వ్యాసరచన పోటీలో శ్రీ ఎస్. చెన్నారెడ్డి (గురజాల) శ్రీ జి. గంగన్న (పులివెందుల) శ్రీ వి. శోభనాద్రిరెడ్డి (గురజాల) గార్లు వరుసగ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సంపాదించారు.

సాయంకాలం శ్రీ సింగరాజు రామకృష్ణయ్య (ఎమ్. ఎల్. సి.) గారి అధ్యక్షతను మహాసభ ప్రారంభమైంది. కడప జిల్లా ఎస్. జి. వోల సంఘ ఉపాధ్యక్షులైన శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు సభను ప్రారంభించారు. స్థానిక పురప్రముఖులు డాక్టర్ డి. యస్. రెడ్డి, జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్ పర్సనల్ అసిస్టెంటు శ్రీ ఎమ్. ఎస్. చెన్నారెడ్డి, పులివెందుల తాలూకా ఉపాధ్యాయ సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ టి. లక్ష్మీరెడ్డి గార్లు ఉపన్యసించారు. ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ జి. కృష్ణమూర్తిరావు ప్రతినిధులకు స్వాగతమిచ్చారు.

ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ జి. వెంకటస్వగారు మహాసభ జయప్రదంగా జరగాలంటూ వచ్చిన సందేశాలను చదివారు. శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు తన ప్రారంభోపన్యాసంలో యిలా చెప్పారు : "అన్నివిద్యలకూ పునాది ప్రాథమికవిద్య. ఇలాంటివిద్య, గరపే ఉపాధ్యాయులలర్థికపరిస్థితి దుర్భరంగా వుంది. ఇటీవల వచ్చిన పేకమిటీ సిఫారసులలో ఉపాధ్యాయులకు ఎన్. జి. వోలకు న్యాయం కలిగించలేదు. ఉద్యోగులందరికిమధ్య దృఢమైన ఐక్యతకు పునాది ఏర్పడింది. పుణ్యకాలం కాస్తదాటిపోకముందే వీరందరికు న్యాయం కలిగించాలని కోరుచున్నాను.

డాక్టర్ డి. ఎస్. రెడ్డిగారు ఉపన్యసిస్తూ ఉపాధ్యాయులకు ఇచ్చే వేతనాలకు ప్రస్తుత జీవితవ్యయానికి ఎక్కడా పొత్తులేదనీ కనీసం ఉచితవైద్య సౌకర్యంకూడ కల్గించకపోవడం అన్యాయమనీ అన్నారు. శ్రీ టి. లక్ష్మీరెడ్డి ఉపాధ్యాయుల హక్కులు బాధ్యతలపై ఉత్తేజకరంగా ఉపన్యసించారు. శ్రీ ఎమ్. ఎస్. చెన్నారెడ్డి గారు మాట్లాడుతూ పిల్లలను క్రమశిక్షణగల పౌరులుగ తయారుచేయుటకు ఉపాధ్యాయులు దేశభక్తితో శక్తి వంచనలేని కృషిచేయాలనికోరారు.

శ్రీ సింగరాజు రామకృష్ణయ్యగారు అధ్యక్షోపన్యాసమిస్తూ ఉపాధ్యాయ ఉద్యమాన్ని బలంగా నిర్మించుటకు పూర్వపు త్యాగాలను ప్రదర్శించాలని కార్యకర్తలను, ఉపాధ్యాయులను అభ్యర్థించారు.

రాత్రికి జిల్లాసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వెంకటస్వగారి అధ్యక్షతన క్రింద బహిరంగసభ జరిగింది. శ్రీ వి. విజయరామరాజుగారు సభను ప్రారంభించారు. ఈ సింగరాజు రామకృష్ణయ్యగారు ప్రజల ఆర్థిక దుస్థితి, బిడ్డల విద్యాభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నదని వివరించారు.

1959 మే నెల 1 వ తేదీ నుండి కడపజిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలలను స్వాధీనం చేసుకొనుటకు నిర్ణయించిన ప్రభుత్వాన్ని అభినందిస్తూ స్వచ్ఛికంగా పాఠశాలలను స్వాధీనం చేయాలని, మేనేజర్లకు విజ్ఞప్తిచేస్తూ సభలో తీర్మానించారు. ఈ స్కీమును జయప్రదం చేయుటకు అందరూ సహకరించాలని అభ్యర్థించారు. ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సు 60 సంవత్సరములుగ నిర్ణయించాలనీ, పెన్షన్, ఇన్సూరెన్సు, ప్రావిడెంటు ఫండు సౌకర్యాలను కలిగించాలనీ, హఠాత్తు విజిట్లలోనున్న హాజరుసంఖ్య ప్రాతిపదికగా ఉపాధ్యాయులను తగ్గించరాదనీ తీర్మానాలుచేశారు.

స్థానిక కార్యక్రమాలలో చంద్రగిరిగ్రామ బాలసంఘం తరఫున "కరుణామయి" నాటికను, పులివెందుల రవీంద్రస్కూలు విద్యార్థినీ విద్యార్థులు, "రామదాసు - చెరసాల" సంభాషణ నృత్యాలను ప్రదర్శించారు. గుర్రన్నగారి పబ్లిసిటీ శ్రీ నారాయణరెడ్డిగారు నాటికాపఠనం హర్షధ్వానాలమధ్య నిర్వహించారు.

స్థానిక న్యాయవాది శ్రీ గాడిచర్ల కృష్ణమూర్తిరావుగారి అధ్యక్షతను ఏర్పడిన ఆహ్వాన సంఘంవారు పట్టణంలోని విభిన్న తరగతుల ప్రజలనుండి రు 1400/- లు విరాళాలు వసూలు చేశారు.

పులివెందులతాలూకా ఉపాధ్యాయ మహాసభకూడా ఇక్కడ జరిగింది. కార్యదర్శి నివేదికతర్వాత ఎన్నికలు జరిగాయి. శ్రీ వి. వీరాచారి అధ్యక్షులుగా, శ్రీ బి. ఎర్రబులరెడ్డి ఉపాధ్యక్షులుగా, శ్రీ టి. లక్ష్మీరెడ్డి ప్రధాన కార్యదర్శిగా, శ్రీ పరవ కొండారెడ్డి సహాయ కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నుకోబడింది.

రేడియో

మంగళవారం, మే 19

విజయవాడ

ఉదయం : 6-30 శుభోదయం; 6-40 భక్తిరంజని; 7-0 తె.వా; 7-15 పడోలిక్; 7-45 సంగీత శిక్షణ; 8-0 (ఆం. వా;) మధ్యాహ్నం : 12-30 నిస్సార సూర్యోదయ్ (హిందూస్థానీ) 1-0 కార్మికులకు; 1-30 తెలుగు వైద్యనాథ భాగవతర్; 1-50 తె వా; సాయంత్రము: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాంతీయవార్తలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా, 7-15 గ్రామస్థులకు; 7-30 సాహిత్యవందిని; 7-45 అపూర్వపృచ్ఛకులు; 8-0 పడోలిక్; 8-30 పిల్లల పాటలు; 8-40 కవులకు; 9-15 శ్రీనివాస అయ్యంగారి తిల్లానలు; 9-30 ఎం ఆర్ వాద్యబృందం; 10-0 రాకుమారు పుష్పావతి దేవి; 10-30 సమాప్తి.

హైదరాబాద్ - బి

ఉదయం : 6-30 సుప్రభాత్; సుధ్యాహ్నం : 12-30 మాధవరావ్ పోలీ దాస్; 2-10 సాహిత్య సంగీతం; సాయంత్రం : 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె వా; 7-15 గ్రామస్థులకు; 7-30 సాహిత్య సంగీత; 7-45 వాద్య సంగీతము; 8-0 గ్రామీణుల కోరిన పాటలు; 9-15 నాదస్వరం; 10-30 సమాప్తి.

మాలిపటేళ్ళచే తప్పుడు రికార్డులసృష్టి

అధికార్ల నిర్లక్ష్యం

నిజామాబాద్, మే 12

నిజామాబాదు తాలూకా కల్లడి గ్రామంలో వడ్లహనుమాన్లు అనే రైతు సర్వే నెం. 505, 506 లలో ఎ 2-22 గుంటల గవర్నమెంటు భూమిని కబ్జా చేసి పదూరు 20 సంవత్సరాలనుండి పండించుకుంటూ వున్నాడు. గవర్నమెంటు నిర్ణయించిన కిస్తుత్ అరాజ్ (ధర)నుకూడా చెల్లించాడు. చేతితో త్రిప్పే ఏతంలాంటి సాధనంతో నీరు ఎక్కించి రెండుపంటల పండించేవాడు. ఆయన 5 సంవత్సరాలనాడు చనిపోయినాడు.

ఉన్నట్టుండి ఆ గ్రామ మాలిపటేలు ఆమంతం ఆ భూమిని యీ సంవత్సరం రూపేకులచేతో ఆక్రమించి సాగుచేస్తున్నట్లు 8 కార్డు సృష్టించాడు. లోగడ యీ పటేలే యిలాంటిదే మరొకరి విషయంలో నిర్భయంతో పహాణీని తడిపి తప్పుడు రికార్డు సృష్టించాడు.

లోగడవిషయం 6 నెలలనాడు అధికారుల దృష్టికి తీసుకురాబడింది. కాని వారు మౌనగతనం వహించారు. ఈసారికూడా నిజామాబాదు డిప్యూటీ కలెక్టరు, తహశీల్దారుగార్లకు రిపోర్టు చేయబడింది.

ఒంగోలు తాలూకా యువజన మహాసభ

ఆలకూరపాడు, మే 12

ఒంగోలు తాలూకా యువజన మహాసభ జిల్లాయువజన మహాసభ జరుగుతున్న సందర్భములో ఆలకూరపాడులో 5 వ తేదీ సాయంకాలము, 6 వ తేదీ ఉదయము జరిగింది. దీనికి 55 మంది ప్రతినిధులు హాజరైయ్యారు. అధ్యక్షవర్గంగా సి. హెచ్. రాములు, అనుమోలు వెంకటేశ్వర్లుగార్లను ఎన్నుకొన్నారు. 20 మంది ప్రతినిధులు తాలూకా రిపోర్టు చర్చలలో పాల్గొన్నారు. తాలూకా కార్యవర్గం 17 మందితో ఏర్పడింది. శ్రీ పమిడి కోటయ్య (అధ్యక్షుడు), నల్లూరి వెంకటేశ్వర్లు (కార్యదర్శి), ఉపాధ్యక్షుడుగా మాదాల కృష్ణారావు సహాయ కార్యదర్శులుగా వీరన్న, డి వి సుబ్బారావుగార్లను యింకా 12 మంది కార్యవర్గసభ్యులను ఎన్నుకొన్నారు.

కొండూరు ఎన్నికలలో భూస్వాముల దౌర్జన్యాలు

కొండూరు, మే 13

నిజామాబాదుజిల్లా కొండూరుగ్రామ పంచాయితీబోర్డు ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ తరఫున 6 సీట్లకు పోటీ చేస్తున్నారు. గ్రామంలో పటేలు పట్వారీలు భూస్వాములతో కలిసి కాంగ్రెసు ముసుగుతో అనేక అక్రమాలు, దౌర్జన్యాలు చేస్తున్నారు. వోటర్లను బెదిరించి తమకు వోట్లు వేయకపోతే తమ భూములల్లోకి పశువులను గ్రాసాలను రానివ్వమని, తమకు యివ్వవలసిన బాకీలు తక్షణం చెల్లించాలని కొంత మంది గూండాలకు త్రాగబోయించి యింట్లమీద దాడిచేయిస్తున్నారు. కసుపు, బియ్యం పట్టించి బలవంతంగా ప్రమాణాలు చేయించుకున్నారు.

నామినేషన్లు వేసేముందు కమ్యూనిస్టుపార్టీ జెండాను పుడదీసి భావిలో పడవేశారు.

యీ విషయాలను పోలీసు అధికారులకు, ఇతర అధికారులకు, డిప్యూటీ కలెక్టరుకు తెలియజేసి నప్పటికీ, ఇంతవరకు యీ గూండాలను అరికట్టలేకపోవటమే గాక యేమీ తీసుకొనలేదు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సుంకర వెంకట్రామయ్యగారు ఒక ప్రకటన చేస్తూ ప్రభుత్వం వెంటనే ఆ గ్రామ పరిస్థితులు విచారించి తగిన సర్దుతీసుకొనకపోతే ప్రజలకు రక్షణగాని వోట్లకు వోటు చేసే స్థితిగాని లేకుండాపోతుందనీ కాబట్టి తక్షణం అధికారులు తగిన చర్య తీసుకోవాలని కోరారు.

అగ్నిబాధితులకు సహాయం

విజయనగరం, మే 13

రాళ్ళపల్లె అగ్నిబాధితులకు విజయనగరం పట్టణ కార్మిక సంఘముల తరఫున ఒక బస్తా బియ్యాన్ని, 3 గుర్రాల వీడీ కంపెనీవారు వంద రూపాయలూ సహాయంచేశారు. ప్రజలు, పత్రికలు మొత్తం అందరిద్వారా 4 బస్తాల బియ్యం సుమారు 239 రూపాయలు డబ్బు వసూలైనది. ఈ డబ్బుతో బియ్యంలోని అగ్నిబాధితులకు పంచారు.

పంచాయితీ ఎన్నికల్లో ఎం. ఎల్. ఏ. కుతంత్రాలు

నిజామాబాద్, మే 11

గత జనరల్ ఎన్నికల్లో జుక్కల్ నియోజకవర్గంనుండి స్వతంత్రఅభ్యర్థిగా శాసనసభకు ఎన్నికై యిటీవలనే కాంగ్రెస్‌తీర్థం స్వీకరించిన శ్రీ మాధవరావు ఎం. ఎల్. ఏ, కొత్తపల్లి (బోధన్‌తాలూకా)నీకూడా పంచాయితీ ఎన్నికల్లో తన గ్రూపును గెలిపించుకోటానికి అనేక కుతంత్రాలు పన్నుతున్నారు.

ఈ ఏరియా గ్రామాలలోపోటీలేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకొనుటకు ప్రయత్నం జరుగగా, గ్రామస్థులలో ఈర్ష్యలు, స్పర్థలు కలుగజేసి ప్రశాంత గ్రామవాతావరణాన్ని వైమనస్యాలతో కలుషితం జేస్తున్నారు. భద్రులం అనే గ్రామంలో తనే ఎన్నిక ఏకగ్రీవంగా వుండి తన ఎం. ఎల్. ఏ. హోదాను, పవర్‌ఫార్ హోదాను చూపించి ఓటర్లను బెదిరించుచున్నారు.

పోలింగు ఏరియా జగ్గరకు 20, 30 మంది బయటివాళ్ళను కర్రలతోను, లాఠీలతోను టోలీగింపుగా తీసుకొచ్చి ఓటర్లను బెదిరించారు. తన గ్రూపు అభ్యర్థులకు ఓట్లు వేయకపోతే పొలాల నుండి చేరబల్ చేయించుతానని వత్తిడి చేస్తున్నారు.

పేద ప్రజానీకానికి ధనం ఆశచూపించి మోసం చేస్తున్నారు.

11-5-59 నాడు ఎల్లారెడ్డిపూరులో అగ్నిప్రమాదం సంభవించుట వలన ఎన్నికలు 23-5-59 వ తేదీకి వాయిదా పడినవి. ప్రభుత్వం స్వేచ్ఛావాతావరణంలో ఎన్నికలు జరిపించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

సభలు సమావేశాలు

గుంటూరుజిల్లా కమ్యూనిస్టు కార్యవర్గ సమావేశం యీనెల 29, 29 తేదీల్లో జిల్లాసమితి కార్యాలయంలో జరుగుతుంది.

*

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు కార్యవర్గ సమావేశం లోగడ ప్రకటించినట్లు మే 19, 20 తేదీలలోగాక 21, 22 తేదీలలో జరుగుతుంది.

పెండ్లికానుకలు

విజయవాడ, మే 16

జగిరతాలూకా మీనవోలు వాస్తవ్యులు శ్రీ కర్నాటి మోహనరావు, స్వరాజ్యలక్ష్మిగార్ల వివాహ సందర్భంలో కమ్యూనిస్టుపార్టీకి రు 20/-లు.

గుడివాడ తాలూకా గురజలో శ్రీ అమ్మనమిల్లి వసంతరావుగారి పుత్రికల వివాహసందర్భంలో జాస్తి వారాయణగారు కమ్యూనిస్టు పార్టీకి రు 25/-లు, మహిళా సంఘానికి రు 5/-లు.

శ్రీ సీతారామయ్య, బివి సరోజిని (రాయచెర్వు) గార్ల వివాహ సందర్భంలో కమ్యూనిస్టుపార్టీకి రు15/-లు.

శ్రీ పాలడుగు వెంకటేశ్వరరావు - భగవాన్లలక్ష్మిగార్ల వివాహసందర్భంలో (గుడివాడ) కమ్యూనిస్టు పార్టీకి రు 5/-లు, కృష్ణాజిల్లా యువజన సమితికి రు 15/-లు.

పెమెసెంకోటి రెడ్డి - బోయల (గుడివాడ) వివాహ సందర్భంలో కమ్యూనిస్టుపార్టీకి రు 20/-, జిల్లా యువజనసంఘానికి రు 5/- లు.

భాస్కర్లగ్లయోగేశ్వరరావు, నాగవేణిగార్ల (అకులాపురం) వివాహ సందర్భంలో కమ్యూనిస్టుపార్టీకి రు 5/- లు.

శ్రీ శివరామకృష్ణారావు - సామ్రాజ్యం, శ్రీ ఘంటా సాంబశివరావు - విజయలక్ష్మిగార్ల (రేపల్లె తాలూకా గూడవల్లి) వివాహ సందర్భంలో పెండ్లికుమార్తెల తండ్రి శ్రీ పావులూరి శివరామ కృష్ణయ్యగారు కమ్యూనిస్టు పార్టీకి రు 20/-లు.

జక్కులపడుగు తాలూకా పెద్దపసుపుల వాస్తవ్యులు శ్రీ షైలు మాలు సాహెబ్‌గారు, భేజంత్రి పామన్నగారూ తమ వివాహ సందర్భంలో గ్రామ యువజన సంఘానికి చెరొక రు5/-లు.

తిరువూరు తాలూకా కంభంపాడు వాస్తవ్యులు శ్రీ చావ కృష్ణయ్యగారు తనకుమార్తె వివాహ సందర్భంలో కమ్యూనిస్టు పార్టీనిధికి రు. 40/- లు, శ్రీ పొన్నూరు నరసింహంగారు తనకుమారుడు వెంకటేశ్వరరావు వివాహ సందర్భంలో కమ్యూనిస్టు పార్టీ నిధికి అయిదురూపాయలు విరాళమిచ్చారు.

ముట్లూరు

గుంటూరు తాలూకా ముట్లూరులో ఈనెల 10 వ తేదీన జయశ్రీ కళా సమితి ప్రథమ వార్షికోత్సవం జరిగింది. శ్రీ దారా రామనాథ్ శాస్త్రిగారు నాటకకళను గురించి ప్రసంగించారు.

వెంకటేశ్వర విశ్వ విద్యాలయం

బి. వి. ఎస్‌సి. ఫలితాలు

తిరుపతి, మే 16

1959 ఏప్రిల్‌లో జరిగిన శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం బి. వి. ఎస్. సి. పరీక్షాఫలితాలు దిగువ ఇస్తున్నాం.

ప్రిలిమినరీ

ప్రథమశ్రేణి : లేదు.

ద్వితీయశ్రేణి : 2 3 8 నుండి 10 12 14 15 20 నుండి 22 25 26 30 32 36 నుండి 38 40 46 నుండి 50 53 నుండి 55 59 62 64 నుండి 68 74 76 77.

అనాటమిలో ఉత్తీర్ణులు : 1 6 7 17 నుండి 19 24 27 28 31 34 35 39 41 42 44 45 51 52 56 60 63 75 79 81 82 85.

బయో కెమిస్ట్రీలో సహా ఫిజియాలజీలో ఉత్తీర్ణులు : 1 4 16 18 24 27 35 39 41 44 45 51 57 71 73 78 79 81 82 86 నుండి 89.

అగ్రోనమీ కెమిస్ట్రీ ఉత్తీర్ణులు : 4 6 7 17 19 23 28 29 31 34 42 52 56 నుండి 58 60 63 69 71 73 75, 72, 80 నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడతాయి.

రెండో సంవత్సరం

ప్రథమశ్రేణి : లేదు.

ద్వితీయశ్రేణి : 90 92 93 96 97 104 107 నుండి 111 113 116 117 122 126 135 137 139 141 145 నుండి 148 151 153 155 157.

అనాటమీ II : 91 95 98 101 నుండి 103 105 106 112 114 120 121 123 నుండి 125 129 నుండి 131 133 134 136 138 142 150 152 158 163 నుండి 165.

ఫిజియాలజీ వగైరాలో ఉత్తీర్ణులు : 98 నుండి 103 05 06 12 18 19 24 25 29 నుండి 31 33 34 36 38 40 49 50 58 60 నుండి 62 66 67.

హైజీన్ : 91 94 99 101 05 12 14 15 18 21 27 నుండి 29 32 34 36 38 40 43 49 50 54 74.

పాథాలజీ వగైరాలు: 91 99 103 120 121 125 131 133 140 160 నుండి 162 168 నుండి 173.

మూడో సంవత్సరం

ప్రథమశ్రేణి : 189.

ద్వితీయశ్రేణి : 175 177 178 180 182 183 187 190 196 198 199 202 210.

పారాసిటాలజీవగైరాలు : 184 194 195 197 200 201 203 204 207 209 211 117 నుండి 219.

క్లినికల్ మెడిసిన్ వగైరా : 184 186 188 191 నుండి 195 200 201 203 204 206 209 211 212 215 నుండి 218.

ఫార్మకాలజీ వగైరా : 176 186 188 191 193 194 197 201 203 నుండి 206 208 209 211 212 215 218.

న్యూట్రిషన్ అండ్ డెయిరీసైన్సు: 184 186 188 193 197 200 206 207 212 215 216 219.

బి. ఏ. (ఆనర్సు) డిగ్రీ

పార్టు 2 – బ్రాంచి 2 – సిలబస్సు

ప్రథమశ్రేణి లేదు

ద్వితీయశ్రేణి 16 20 21

తృతీయశ్రేణి 17 నుండి 19

ప్రాచ్యభాషా పరీక్షలు

విద్యాప్రవీణ – ప్రిలిమినరీ: (మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు) 333 మాత్రం.

ఫైనల్ : ప్రథమశ్రేణి : లేదు.

ద్వితీయశ్రేణి : 335 మాత్రం.

తృతీయశ్రేణి : 334 మరియు 336.

భాషాప్రవీణ

ప్రిలిమినరీ: (మొత్తం పరీక్షలో) 340, 341.

సంస్కృతంలోమాత్రం: 337, 338.

ఫైనల్ : (మొత్తం పరీక్షలో)—లేదు.

తెలుగులో : 342 మాత్రం.

తుంగభద్ర ఇండస్ట్రియల్ కార్మిక సంఘ ఎన్నికలు

కర్నూలు, మే 12

కర్నూలు తుంగభద్ర ఇండస్ట్రియల్ కార్మిక సంఘ జనరల్‌బాడీ సమావేశం 10 వ తేదీన జరిగింది. నూతన సంవత్సరానికి కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్ష స్థానానికి బ్యాలట్ పద్ధతి ద్వారా ఎన్నిక జరిగింది.

శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యంగారు అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు.

ఉపాధ్యక్షులుగా శ్రీ ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీ యస్. ముస్తఫా అలిఖాన్, అసిస్టెంటు కార్యదర్శిగా శ్రీ యస్. శ్రీనివాసన్, కోశాధికారిగా శ్రీ భక్తరాజు ఎన్నుకోబడ్డారు. తర్వాత ఫ్యాక్టరీలో ప్రతి నెల్లనుంచి కూడా కార్యనిర్వాహకవర్గ సభ్యులు కొందరు ఎన్నికైనారు.

కమ్యూనిస్టుపార్టీ నిధికి ధాన్యరూపంలో విరాళం

చీరాలగిరివారి ఖండ్రిక, మే 12

నెల్లూరుజిల్లా కావలి తాలూకా బోగోలుమజరా చింతలగిరివారి ఖండ్రిక గ్రామములో స్థానిక కమ్యూనిస్టుసభ్యులు శ్రీ పాపన రాఘవరెడ్డి, శ్రీ మునగాల శంకరరెడ్డి గార్లు, తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అల్లంపాటి రామచంద్రారెడ్డిగారు, తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సభ్యుడు మేకు ఖాసీంగారు, గ్రామంలో యిల్లిల్లూ తిరిగి కమ్యూనిస్టు

పొగాకు రైతులకు 2 కోట్లుతక్కావీ రుణం

కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి వెల్లడి

హైద్రాబాద్, మే 16

ఆంధ్రప్రదేశ్‌లో పొగాకు ఉత్పత్తిదారులకు తక్కువవడ్డీకు ఇచ్చే నిమిత్తం కనీసం కోట్లరూపాయల అప్పు మంజూరుచేయాలనే రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను గూర్చి పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి నేడిక్కడ వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్‌లో పొగాకు ఉత్పత్తిదారు ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి చర్చించే నిమిత్తం కేంద్రమంత్రి శ్రీ నోనాలాల్ ఇటీవల ఢిల్లీలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో కేంద్రప్రభుత్వ అధికారులు, ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి, రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు, పొగాకు ఉత్పత్తిదారుల ప్రతినిధులు, మార్కెటింగ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇప్పటి లైసెన్సు జారీ వల్ల 1959 సిగరెట్టులను కాటికి సిగరెట్ ఫ్యాక్టరీలు స్థాపించకపోతే, పొగాకు ఉత్పత్తిదారులు కలుపుకొని, సహకార పద్ధతిపై సిగరెట్ ఫ్యాక్టరీల స్థాపనకుగల అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోవలసిందని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

గుంటూరులో ఇప్పటికు రెండు ఫ్యాక్టరీలకు లైసెన్సులు ఇవ్వబడ్డాయి. మీరట్లు ఉత్పత్తిదారు ఒక్కొక్కరు కనీసం పొగాకు ఉపయోగించవచ్చు. వారు సిగరెట్ ఫ్యాక్టరీలను ప్రారంభించకపోతే, ఈ అవకాశాన్ని ప్రభుత్వం జారవిడవదు. ఇలా చేయడంవల్ల అటు ఉత్పత్తిదారులకు లాభం కలుగుతుంది, ఇటు కార్మికులకు ఉపాధ్యాయం లభిస్తుందని శ్రీ తిమ్మారెడ్డి గారు చెప్పారు.

ఈ సందర్భంలో ఢిల్లీలో జరిగిన సంప్రతింపులను వివరించారు. దేశంలో ఇప్పటికు పదహారు సిగరెట్ ఫ్యాక్టరీలు వున్నాయి. అవి మన వాడకానికి తగినంత సరుకును ఉత్పత్తి చేస్తున్నాయి. అందువల్ల ఫ్యాక్టరీల స్థాపనకు ఇంకా ఎక్కువ లైసెన్సులు ఇవ్వనక్కరలేదు. ఫ్యాక్టరీలు ఎక్కువ అయ్యే కొద్దీ సమస్యలుకూడా ఎక్కువ అవుతాయి. పైగా మనకు ఎక్కువ ఎగుమతి సౌకర్యాలుకూడా లేవని కేంద్రమంత్రి శ్రీ నోనంగారు అన్నట్లు తెలియజేశారు.

అందువల్ల లైసెన్సుదారులు, సిగరెట్ ఫ్యాక్టరీల స్థాపనలో విఫలమైతే ప్రభుత్వం ఈ అవకాశాన్ని జారవిడువదని శ్రీ తిమ్మారెడ్డిగారు చెప్పారు.

పొగాకు ధరలలో జరుగుతున్న ఒడుదుడుకులను ప్రస్తావించి, దీనికి ధరలను నిర్ణయించడంలో కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ ధరలను దృష్టిలో వుంచుకోవాలని కోరారు.

వెనుకటి సంవత్సరాలలో చేసిన ఎగుమతుల ప్రాతిపదికపై కాకుండా, కేటాయింపు సమయంలోవున్న నిల్వల ప్రాతిపదికపై ఎగుమతి కోటాలు ఇవ్వాలని తాము కేంద్రాన్ని కోరినట్లు తెలియజేశారు. ఎక్సైజ్ అధికారులతో సంప్రతించి, నిల్వల ప్రాతిపదికపై కోటాలు ఇచ్చే విషయమై తాము ప్రభుత్వ వాణిజ్య సంస్థకు సలహా ఇవ్వగలమని కేంద్రవాణిజ్య పరిశ్రమల శాఖకు చెందిన శ్రీ లాల్‌హామా ఇచ్చారన్నారు.

పొగాకులో వివిధగ్రేడ్లకు కనీస ధరలు నిర్ణయించడానికి స్టాట్యూటరీ బోర్డును ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన రాగా, ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ కొనుగోలు సంస్థల ప్రతినిధులతోనూ, ప్రముఖ ఉత్పత్తిదారులతోనూ, అధికారులతోను ఒక సమావేశం ఏర్పాటు చేసి, ఆ విషయమై వివరంగా చర్చించవలసివుంటుందని సహకారమంత్రి శ్రీ పరబాబారావు దేశముఖ్ సలహా ఇచ్చారన్నారు. (వి. వి)

ఆంధ్రలో బియ్యం కొనడానికి వేరు ప్రభుత్వం ఏర్పాట్లు

తిరువనంతపురం, మే 15

కేంద్ర ప్రభుత్వంతో కేరళ ప్రభుత్వం చివర సంప్రతింపులు ఫలితంగా కేంద్రం కేరళకు మే నెల మొదలుకొని అస్సాం కంటె 50 వేల టన్నుల బియ్యం కేటాయించినదని రాష్ట్ర ఆహారశాఖ మంత్రి శ్రీ కె. సి. జార్జ్ కేరళ శాసనసభలో తెలిపారు. ఆంధ్రదేశంలో సంప్రదింపుల ఫలితంగా బియ్యం కొనడానికి రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదు ప్రతినిధులను పంపిస్తున్నదని ఆయన తెలిపారు. కేంద్రప్రభుత్వం ఆంధ్రలో బియ్యం కొనుగోలు చేసి కేరళకు పంపించడానికి ఏర్పాటు చేసి [illegible]

మైసూరు రాష్ట్రంలో 5 కోటి ఖర్చుతో కాగితంమిల్లుస్థాపన

దండేలి (మైసూరు), మే 16

పశ్చిమతీరాన కాగితం మిల్లును, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేడు దండేలిలో ప్రారంభోత్సవం చేశారు. ఇది మైసూరు రాష్ట్రంలో ఉంది. ఈ మిల్లు నిర్మాణానికి 5 కోట్ల రూపాయలు ఖర్చయింది. ఈ మిల్లును వెదురు అడవిలో నిర్మించారు. ఇది రోజుకు 60 టన్నుల కాగితాన్ని ఉత్పత్తి చేస్తుంది.

ఆంధ్ర భూసంస్కరణల బిల్లును మార్చాలి

కాంగ్రెసు అధ్యక్షురాలికి తెలంగాణా పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

హైద్రాబాద్, మే 15

ఆంధ్రప్రభుత్వ భూసంస్కరణల బిల్లును మార్చవలసిందని కలసి యిచ్చిన వలసిందిగా కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీకి ఎనిమిదిమంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు ఒక మెమొరాండం సమర్పించారు.

ఆంధ్రప్రభుత్వ భూసంస్కరణల గరిష్ఠ పరిమితిబిల్లు ప్రస్తుతం సెలక్టు కమిటీ వద్ద వుంది.

గరిష్ఠ పరిమితి రు 5400 నుండి రు 3600 కు మార్చవైనా మార్చాలి లేదా బిల్లు నుండి తెలంగాణా ప్రాంతాన్ని మినహాయించాలని వారు ఆ మెమొరాండంలో పేర్కొన్నారు.

ఈ మెమొరాండంపై సంతకాలు చేసినవారంతా ఒక్క స్వామి రామానందతీర్థ మినహా-తెలంగాణా ప్రాంతానికి చెందినవారే. స్వామి రామానందతీర్థ పూర్వం హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా వుండేవారు.

సంతకాలు చేసిన వారిలో హైద్రాబాద్ రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి శ్రీ వినాయకరావు, శ్రీ వి. మనుమంతరావు, శ్రీమతి సంగం లక్ష్మీబాయి వున్నారు.

బర్మాలో మాజీమంత్రి అరెస్టు

రంగూన్, మే 15

బర్మామాజీ సమాచారశాఖామంత్రి థాంకిన్ పాన్‌ను నేడు బర్మాప్రభుత్వం అరెస్టుచేసింది.

పశ్చిమానియాలో అమెరికా సరికొత్త పన్నాగం

ఐక్య అరబ్బు రిపబ్లిక్ విమర్శ

కైరో, మే 15

ఇరాక్‌తోనూ, సోవియట్ ప్రభుత్వంతోనూ సాగిస్తున్న ఇటీవల పెట్టుబడిన్ని ఖర్చుగుణ అవకాశంగా తీసుకొని అమెరికా ప్రభుత్వం పశ్చిమాసియా రంగంలో ఒక సరికొత్త పన్నాగాన్ని రచించింది. ఆధునిక సందర్భంలో నాటో కనబడచిన ఇస్లామ్ మత దురభిమానం, ఘాయకులకూడా ఈ పన్నాగానికి అవకాశం కలిగించాయి.

ఈ రంగంలో కమ్యూనిజం ప్రభావం పెరిగిపోతున్నదనీ, దానిని అరికట్టడానికి పశ్చిమాసియాలోని మస్లిం దేశాలన్నీ కూడా ఒక "పవిత్ర కూటమి"గా ఏర్పడడం అత్యవసరమనీ అమెరికా ప్రోత్సాహంతో, అమెరికా అనుచర దేశాల జోక్యభయాలతో ఒక ప్రతిపాదన చేశాయి. అమెరికా ప్రభుత్వం ఈ ప్రతిపాదనతో ప్రత్యక్షంగా ముందుకు రాకుండా, తెరవెనుక నుండి తంతు నడుపుతూంది.

నాస్తికులయిన కమ్యూనిస్టులను ప్రతిఘటించేందుకు ఐక్య అరబ్బు రిపబ్లిక్, టర్కీ, పాకిస్తాన్, టర్కీ, సౌదీఅరేబియా, జోర్డాన్, లిబియాన్, యెమెన్ దేశాలతో కలిసి ఒక కూటమిగా ఏర్పడడం మంచిదని ఈ వర్గాల చల్లచల్లగా అరబ్బు ప్రభుత్వానికి తమ అభిప్రాయాన్ని అందజేశాయి.

ఈ కూటమి ఒక్క ఇస్లామ్ మత సంరక్షణ కొరకు మాత్రమే అనీ, ఆయా దేశాల విదేశాంగ విభాగాల్లోగాని, ఇతర వ్యవహారాల్లోగాని మార్పులేమీ అక్కరలేదనీ ఈ వర్గాలు ఒప్పచెప్పబోయాయి. ఈ పథకాన్ని అమెరికా ప్రభుత్వమూ, జోర్డాన్ రాజూ ఆమోదించారని కూడా వీరు తెలిపారు.

ఐక్య అరబ్బు రిపబ్లిక్ ప్రభుత్వం ఈ పథకాన్ని ఖండితంగా నిరాకరించింది. ఇరాక్, సోవియట్ ప్రభుత్వాలతో తమ ఘర్షణలూ, ఆందోళనలూ మరింత ప్రాతిపదికపై తీవ్రమైనవి కొన్ని ప్రసంగాలలో జరగడాన్ని బట్టాబట్టి కూటమివారు ఎలా తమ ప్రయోజనాలకోసం వినియోగించుకోవాలో అనుకున్నారో అరబ్బు రిపబ్లిక్ ప్రభుత్వ వర్గాలు గుర్తించి వారంరోజులయింది.

'అంతర్యుద్ధ పథకం'

పశ్చిమదేశాల ప్రతిపాదనపై వాల్టర్ ఉల్‌బ్రిట్ విమర్శ

బోస్టాల్, మే 16

జర్మనీ విషయమై పశ్చిమ రాజ్యాల విదేశాంగమంత్రులు ముగ్గురూ కూడ బలుక్కొని జెనీవా సమావేశంలో ప్రతిపాదించిన పథకం పాత అడినోవర్ దృక్పథంతో కూడి వున్నదనీ, అదే గనుక అమలుజరిగితే జర్మనీలో అంతర్యుద్ధానికీ, ఆపైని ప్రపంచ యుద్ధానికీ కూడా దారితీయగలదనీ తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీ నాయకుడూ, ఉపప్రధానీ అయిన వాల్టర్ ఉల్‌బ్రిట్, రోస్టాక్‌లో తూర్పుజర్మనీ కమ్యూనిస్టు యువజన మహాసభలో ప్రసంగిస్తూ విమర్శించారు.

"ఇటువంటి పైపురవట్టి ఉన్మాదం తప్ప మరొకటి కాదు"ని ఖండించారు. ఆయన ఆ ప్రసంగంలో ఇలా అన్నారు:

"జర్మనీలో అంతర్యుద్ధాన్ని తెచ్చిపెట్టడానికీ, తూర్పుజర్మనీని ఆక్రమించుకోడానికీ, ఆపైని పోలెండు, చెకోస్లోవేకియాలపై దురాక్రమణ చర్యలు తీసుకోడానికి తయారయిన పథకమే ఇది. పాత దృక్పథంతో కూడిన ఈ పథకానికి లబ్ధి మాత్రం కొత్తది కేరు.

"ఈ పశ్చిమ రాజ్యాల పథకంలో జర్మనీతో శాంతిసంధి అనేది చిట్టచివరి అంశం. అంటే దాని ప్రకారం జర్మనీ ఏకీకరణ జరగడమూ, పశ్చిమ జర్మనీ విచ్ఛల విడిగా అణ్వస్త్రాలను సమకూర్చుకుంటున్న వాతావరణంలోనే ఆ ఏకీకరణ జరగవలసి ఉంటుందన్నమాట. పశ్చిమ జర్మనీలో సైనిక తత్వవాదుల పలుకుబడీ, అంతర్యుద్ధ సన్నాహాలూ ముమ్మరంగా కొనసాగుతున్న వాతావరణంలోనే ఆ ఏకీకరణ జరగవలసి ఉంటుందన్నమాట.

"ఇటువంటి వాతావరణంలోనే ఎన్నికలు జరగాలని పట్టుబట్టినట్లయితే, బలప్రయోగాలనే ప్రచారము, సైనికత్వ ప్రచారమూ బాగానే కొనసాగే అవకాశం ఉంటుందనీ, అప్పుడు తమ అనుకూలురుకు మెజారిటీ రావడం, పశ్చిమజర్మనీ అట్లాంటిక్ సైనికకూటమిలో చేరడం తప్పకనీ, పశ్చిమ రాజ్యాలవారి అంచనా.

ఇటువంటి పథకాన్ని బట్టబాహాటంగా చేసి, వాస్తవిక దృక్పథంతో సమస్యను పరిష్కరించడానికి [illegible]

అణ్వస్త్ర పరీక్షల తనిఖీలు

ముందుగానే నిర్ణయిస్తూ ఒడంబడిక చేసుకోవాలని క్రుశ్చేవ్ ప్రతిపాదన

మాస్కో, మే 16

చాటుమాటున అణ్వస్త్ర పరీక్షలేవైనా జరిగాయేమో తనిఖీచేయడం కోసం సోవియట్, అమెరికా, బ్రిటిష్ భూభాగాలపై పరిశీలక దళాలు ఏర్పాటు జరుపవలసిన తనిఖీల సంఖ్యను ముందుగానే నిర్ణయించి ఒడంబడిక కుదుర్చుకోవడం, అణ్వస్త్ర పరీక్షల సంపూర్ణ నిషేధానికి దారితీయగలదని సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ బ్రిటిష్, అమెరికా ప్రభుత్వాలకు మరొకసారి తెలియజేశారని 'టాస్' వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

క్రుశ్చేవ్ రాసిన జాబులను మాక్మిలన్‌కీ, ఐసెన్‌హోవర్‌కీ నిన్న అందజేశారనికూడా 'టాస్' తెలిపింది.

ఈ నెల ఆరవతేదీన మాక్మిలన్, అయిదవ తేదీన ఐసెన్‌హోవర్‌లు తనకు రాసిన జాబులకు జవాబుగా క్రుశ్చేవ్ ఈ లేఖలు రాశారని 'టాస్' తెలిపింది.

అమెరికా బ్రిటనుల ఆధీనంలోవున్న దేశాలకుకూడా ఈఒడంబడిక వర్తించాలని క్రుశ్చేవ్ తన జవాబులో తెలిపారు.

అణ్వస్త్ర పరీక్షలు జరిగినట్లు, శాస్త్రపరికరాలు సూచించినట్లయితే ఈ పరిశీలకదళాలు వెంటనే వెళ్ళి పరిశీలిస్తాయి.

ఈ తనిఖీల సంఖ్యను ముందుగానే నిర్ణయించడం మంచిదనీ, అలా జరిగినప్పుడు పరిశీలకదళాలు ఎప్పుడైనా పరీక్షలవే ఘోరం ఉంటుంది కాబట్టి చాటుమాటుగా అణ్వస్త్ర పరీక్షలు జరపడానికి ఎవ్వరూ పూనుకోనవసరం వచ్చినప్పుడు బ్రిటిష్ ప్రధాని మాక్మిలనే ఇటీవల మాస్కో వెళ్ళినప్పుడు సూచించారు. ఈ ప్రతిపాదన అవశ్యం ఆచరణయోగ్యమని క్రుశ్చేవ్ అప్పటినుండీ బలపరుస్తున్నారు.

అయితే, వీటన్నిటికన్నా, గాలిలో కొంత ఎత్తులోపున జరిగే అణ్వస్త్ర పరీక్షలను మాత్రం నిషేధిస్తే ప్రస్తుతానికి చాలుననీ, ఆ తరువాత కూడా దఫాలవారీగానే అణ్వస్త్ర పరీక్షల నిషేధాన్ని అమలు జరపాలనీ ఐసెన్‌హోవర్ సూచించారు. మాక్మిలన్, మాస్కోలో తానుచేసిన సూచనను ఒక ప్రక్క మరల పేర్కొంటూనే, ఐసెన్‌హోవర్ సూచనను కూడా బలపరుస్తూ ఆలస్యమేదీ లేదని జాబు రాశారు.

ఈ దృక్పథాన్ని క్రుశ్చేవ్ తన జవాబులో వ్యతిరేకించారు.

'అంతర్జాతీయ పథకం'

పశ్చిమదేశాల ప్రతిపాదనపై వాల్టర్ ఉల్‌బ్రిట్ విమర్శ

బోస్టాల్, మే 16

జర్మనీ విషయమై పశ్చిమ రాజ్యాల విదేశాంగమంత్రులు ముగ్గురూ కూడ బలుక్కొని జెనీవా సమావేశంలో ప్రతిపాదించిన పథకం పాత అడినోవర్ దృక్పథంతో కూడి వున్నదనీ, అదే గనుక అమలుజరిగితే జర్మనీలో అంతర్యుద్ధానికీ, ఆపైని ప్రపంచ యుద్ధానికీ కూడా దారితీయగలదనీ తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీ నాయకుడూ, ఉపప్రధానీ అయిన వాల్టర్ ఉల్‌బ్రిట్, రోస్టాక్‌లో తూర్పుజర్మనీ కమ్యూనిస్టు యువజన మహాసభలో ప్రసంగిస్తూ విమర్శించారు.

"ఇటువంటి పైపురవట్టి ఉన్మాదం తప్ప మరొకటి కాదు"ని ఖండించారు. ఆయన ఆ ప్రసంగంలో ఇలా అన్నారు:

"జర్మనీలో అంతర్యుద్ధాన్ని తెచ్చిపెట్టడానికీ, తూర్పుజర్మనీని ఆక్రమించుకోడానికీ, ఆపైని పోలెండు, చెకోస్లోవేకియాలపై దురాక్రమణ చర్యలు తీసుకోడానికి తయారయిన పథకమే ఇది. పాత దృక్పథంతో కూడిన ఈ పథకానికి లబ్ధి మాత్రం కొత్తది కేరు.

"ఈ పశ్చిమ రాజ్యాల పథకంలో జర్మనీతో శాంతిసంధి అనేది చిట్టచివరి అంశం. అంటే దాని ప్రకారం జర్మనీ ఏకీకరణ జరగడమూ, పశ్చిమ జర్మనీ విచ్ఛల విడిగా అణ్వస్త్రాలను సమకూర్చుకుంటున్న వాతావరణంలోనే ఆ ఏకీకరణ జరగవలసి ఉంటుందన్నమాట. పశ్చిమ జర్మనీలో సైనిక తత్వవాదుల పలుకుబడీ, అంతర్యుద్ధ సన్నాహాలూ ముమ్మరంగా కొనసాగుతున్న వాతావరణంలోనే ఆ ఏకీకరణ జరగవలసి ఉంటుందన్నమాట.

"ఇటువంటి వాతావరణంలోనే ఎన్నికలు జరగాలని పట్టుబట్టినట్లయితే, బలప్రయోగాలనే ప్రచారము, సైనికత్వ ప్రచారమూ బాగానే కొనసాగే అవకాశం ఉంటుందనీ, అప్పుడు తమ అనుకూలురుకు మెజారిటీ రావడం, పశ్చిమజర్మనీ అట్లాంటిక్ సైనికకూటమిలో చేరడం తప్పకనీ, పశ్చిమ రాజ్యాలవారి అంచనా.

ఇటువంటి పథకాన్ని బట్టబాహాటంగా చేసి, వాస్తవిక దృక్పథంతో సమస్యను పరిష్కరించడానికి [illegible]

అచ్యుతమీనన్‌కు హోమ్‌శాఖ

వ్యవసాయ, సహకారశాఖలు కృష్ణయ్యర్‌కు అప్పగింత

తిరువనంతపురం, మే 15

హోమ్‌శాఖను ఆర్థికమంత్రి శ్రీ అచ్యుతమీనన్‌కు అప్పగించినట్లు నేడు కేరళ ప్రభుత్వం అధికారరీత్యా ప్రకటించింది.

హోమ్ శాఖను మొట్టమొదట ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నిర్వహించుతూ వుండేవారు. కాని ఆ తరువాత ముఖ్యమంత్రికి పనిభారం ఎక్కువగా వున్నందున దానిని న్యాయశాఖా మంత్రి శ్రీ కృష్ణయ్యర్‌కు మార్చారు. శ్రీ కృష్ణయ్యర్ న్యాయశాఖతోపాటు ఇర్రిగేషన్ శాఖనుకూడా నిర్వహిస్తున్నారు.

ఇప్పుడు హోమ్‌శాఖను శ్రీ అచ్యుతమీనన్‌కు బదిలీచేశారు. ఇంతకుముందు ఆర్థికశాఖతోపాటు శ్రీ అచ్యుతమీనన్ నిర్వహించుతున్న వ్యవసాయ, సహకార శాఖలను, విద్యామంత్రి ప్రొఫెసర్ మాందస్సరి నిర్వహిస్తున్న సహకారశాఖను యిప్పుడు శ్రీ కృష్ణయ్యర్‌కు మార్చారు.

మతశక్తుల ఆందోళనకు ఆర్. యస్. పి. వైముఖ్యం

శ్రీ త్రిదీప్ చౌదరి ప్రకటన

కలకత్తా, మే 15

నాయర్ సేవా సంఘంవారూ, క్రైస్తవ మతాధిపతులూ కేరళ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగించనున్న ఆందోళనను కేరళలోని రివల్యూషనరీ పార్టీ బలపరచబోదని నేడిక్కడ రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ త్రిదీప్‌కుమార్ చౌదరి ప్రకటించారు. కేరళరాష్ట్ర రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ కార్యదర్శి పదవికి శ్రీ కంతన్ నాయర్ రాజీనామాయిచ్చారని కొన్ని పత్రికల్లో ప్రచురించబడిన వార్త నిజం కాదనికూడా ఆయనన్నారు.

కేరళ ప్రభుత్వ పరిశ్రమల్లో కార్మికుల జీతాలు హెచ్చింపు

తిరువనంతపురం, మే 16

కేరళ ప్రభుత్వ పారిశ్రామిక సంస్థలలో పనిచేస్తున్న సిబ్బంది జీతాల స్కేళ్లను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసుకున్నాయి.

కొత్త స్కేళ్ళ ప్రకారం నూటికి 21 వంతుల చొప్పున జీతాలు పెరుగుతాయి. ఇందుకు అదనంగా సంవత్సరానికి రు 75,000 లు ఖర్చుఅవుతుంది.

కొత్తస్కేళ్ళు 1958 ఏప్రిల్‌నుండి అమలులోకి వస్తాయి.

ఇందుకుగాను ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ సిఫారసుల ప్రకారం జీతాలస్కేళ్లు సవరింపబడ్డాయి. రాష్ట్రంలో ప్రభుత్వ పరిశ్రమలు ఎనిమిది వున్నాయి.

ట్రేడ్‌యూనియన్ సభ

(1 వ పేజీ తరువాయి)

నూటికి 75 వోట్లు మాకు వస్తేనే, మాకు ప్రాతినిధ్యం ఉందని అంగీకరించండి. అంతకు తక్కువ వస్తే ఇతర సంస్థలు ప్రాతినిధ్యం వహించుతాయని అంగీకరించండి" అని డాంగే తెలియజేశారు.

"ఏ. ఎన్. టి. యు. సి. వ్యతిరేకించినా మా పిలుపు నందుకొని లక్షమంది కార్మికులు 25 జూలైన సమ్మె చేశారు. ఎవరికి ప్రాతినిధ్యం వుంది?

30 సంవత్సరాలుగా అఖండ జ్యోతిలా వెలుగుతూన్న తాతా ఉక్కుకర్మాగారం కొలుములు మొట్టమొదటిసారిగా మా పిలుపు నందుకొని చేసిన సమ్మె ఫలితంగా ఆరిపోయాయి. అక్కడ ప్రాతినిధ్యం ఎవరిది?

ఈసభలో ఉన్నంతమంది ప్రజలను సమీకరించమని "ఆంధ్ర ప్రదేశ్‌లో ఏ. ఎన్. టి. యు. సి. ని సవాల్ చేస్తున్నాను. అలా చేయగలరా? ఆంధ్రప్రదేశ్‌లో కార్మికులకు ఎవరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు? దేశంలో అన్ని ప్రాంతాల్లో, అన్ని రాష్ట్రాల్లో కార్మికుల్లో మా సంస్థ ఉనికిలోవుంది. ఈ సత్యాన్ని గుర్తించమని నేను అడుగుతున్నా. లేకపోతే, మా బలంద్వారా, మా చర్యలద్వారా మేము నిరూపించుకోగలుగుతాం.

సంప్రదింపులు

"సంప్రదింపులైనా జేయకుండా సమ్మెలకు ఎందుకు దిగుతారని నెహ్రూజీ నన్ను ప్రశ్నించారు. సమ్మె చేస్తానని బెదిరిస్తే నేతప్ప సంప్రదింపులకు ప్రభుత్వం సిద్ధంకాని ఘటనలను నేను వారిదృష్టికి తెచ్చాను. సమ్మె చేస్తానని పోస్టలు కార్మికులు అన్నపుడే ప్రభుత్వం సంప్రదింపులకుదిగింది. అప్పుడు పోరాటం విరమించమని మేము కార్మికులకు సలహాయిచ్చాం. ఇప్పుడు రెండు

కార్మిక నాయకుడు
శ్రీ పి. రామమూర్తి

ఉద్యోగుల విషయంలోకూడా ఇదే జరిగింది.

"ప్రభుత్వచట్టాలను ఉల్లంఘించే పెట్టబడిదారులను ప్రభుత్వం ఏమి చేయగలుగుతున్నది.

"బిహామికంపనీలు స్థాపించి తమ పత్రిక కంపెనీని చిన్నచిన్న కంపెనీలుగాచేసి, జీతాలు తెగ్గోయటానికి ప్రయత్నిస్తున్నారు గోయంకాలాంటి ప్రతికాధిపతులు, ప్రభుత్వం గోయంకాను ఏమి చేయగలిగింది?

"జేసిన చట్టాలు అమలుపరచకపోవటం; ఉల్లంఘించిన యజమానులపై చర్య తీసుకోకపోవటం ఈ పరిస్థితులన్నంతకాలం సమ్మెలు తప్పవు.

"జీతాలు పెంచితే, పరిశ్రమలు దెబ్బతింటున్నాయని పరిశ్రమికాధిపతులు వాదిస్తున్నారు. కార్మికమంత్రి పందాగారు పార్లమెంటులో మాట్లాడుతూ, జీతాల పెరుగుదలతోపాటు ఉత్పత్తి, వాటి ధరలు పెరగటం వారి లాభాలు కూడా పెరగటం జరిగిందని, కాబట్టి పరిశ్రమలకు దెబ్బతగలలేదని చెప్పారు. కాని, కార్మికుల జీతాల పెంపుదల ఆడిగితే, దాన్ని బలపర్చటానికి ముందుకు రావటంలేదు.

"సమ్మెలు అదేపనిగా చేయించాలనే 'సరదా' మాకులేదు. కాని సమ్మెలు చేయకూడదనే సిద్ధాంతం మాకులేదు. అవసరమైనపుడుమాత్రమే సమ్మెఅనేదే మా నినాదం. లాభాలు పెరిగినపుడు జీతాలుకూడా పెంచితే జాతీయఉత్పత్తి జాతీయాదాయం పెరుగుతుందనేదే మా వాదన.

"ఈ నినాదాలతో కార్మికులు ముందుకు సాగాలి"ని శ్రీ డాంగే కోరారు.

పి. రామమూర్తి ప్రసంగం

తరువాత తమిళనాడు ట్రేడ్‌యూనియన్ నాయకుడు శ్రీ పి. రామమూర్తి మాట్లాడుతూ, ఆంధ్రరాష్ట్రంలోనం ఆంధ్ర కార్మికవర్గం సాగించిన పోరాటాన్ని తమిళనాడు కార్మికులు బలపర్చిన కారణంగా ఉభయ రాష్ట్రాల కార్మికుల మధ్య సౌహార్ద సంబంధాలు బలపడ్డాయని చెప్పారు.

కార్మిక ప్రతినిధులు తమ తమ సమస్యలను చర్చించుకోగలిగినందు ప్రపంచంలోని, దేశంలోని ఇతర సమస్యలనుకూడా అధ్యయనం చేయాలని, వాటి ప్రభావం కార్మికులమీద వుంటుందని చెప్పారు.

ఉదాహరణకు ఎవరైనా యుద్ధం ప్రారంభిస్తే ఈ గుంటూరు పట్టణంలో [illegible] ఉద్యమాన్ని కార్మిక పార్లమెంటులో చర్చించిందా? చేయలేదే? కాని మనం, వైనాలో టిబెట్ అంతర్భాగమని గుర్తించిన మనం ఆ దేశం గురించి ప్రకటనలు చేయటం వారి అంతరంగిక విషయంలో జోక్యం చేసుకోవటం కాదా?

టిబెట్‌లో సంస్కరణలు ప్రజల సహకారంతో అమలుపరచాలని నెహ్రూ వైనాకు సలహాచెప్పారు. నిజమే. కాని మనదేశంలో ప్రజల సహకారంతోనే భూసంస్కరణలు అమలుపరుస్తున్నారా? లేక సంజీవరెడ్డి, తిమ్మారెడ్డి లాంటివారి సహకారంతో చేస్తున్నారా? మీరు ప్రజాసహకారంతో సంస్కరణలు అమలుపరచటంలేదని వైనా అంటే మన ప్రభుత్వం సహిస్తుందా? అని ప్రశ్నిస్తున్నా.

వైనాభాష వేరని, టిబెట్ భాష వేరని, ఆజాతి వేరని, ఈజాతి వేరని మరోవాదన తీసుకొని వస్తున్నారు. సరిగ్గా ఇదే ప్రాతిపదికపై, ఇవేవాదనలు తమిళనాడులో అన్నాదొరై ప్రచారం చేస్తున్నాడు. అతనివాదనను అంగీకరించుదామా? అని ప్రశ్నిస్తున్నా.

కేరళ ప్రభుత్వం గురించి ప్రస్తావిస్తూ నాగపూరు కాంగ్రెసు తీర్మానాలను చిత్తశుద్ధిగా అమలుపరచుకొంటున్న ఏకైక ప్రభుత్వమైన కేరళ ప్రభుత్వాన్ని ఎలాగైనా కూలా ద్రోయాలని కాంగ్రెసు నాయకులు ప్రయత్నిస్తూంటే భూసంస్కరణల గురించి వారి చిత్తశుద్ధిని గురించి శంకించకుండా ఎలాగు వుండగలం? అని సూటిగా ప్రశ్నించారు.

కార్మిక ప్రతినిధులు తమసమస్యలను చర్చించటంతోపాటు వారి హక్కులను కాపాడుతున్న ఏకైక ప్రభుత్వమైన కేరళ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి చేస్తున్న కుట్రలను ఓడించడానికి సమాయత్తం కావాలని పిలుపిచ్చారు.

ఉపన్యాసాల అనంతరం పట్టణ కార్మిక నాయకులు శ్రీ మల్లయ్య లింగంగారు ఆహ్వానితులకు, ప్రజలకు వందన సమర్పణ చేశారు.

సభానంతరం నాజరు దళంవారు బుర్రకథ, ధీనవరం బాలికలు నృత్య ప్రదర్శనలు చేశారు

పరుచూరుపంచాయితీ-టెండరునోటీసు

(గుంటూరు జిల్లా)

1959-'60 సంవత్సరమునకు యీక్రింద నమోదుపరచినవి స్థగితచేయుటకుగాను యీక్రింద సంతకము చేసినవారిచే ది 25-5-59 తేదీ సాయంకాలము 4 గంటలవరకు సీల్డుటెండర్లు తీసుకొనబడును. టెండరు పెట్టదలచిన వారలు డిపాజిట్ సగదుపూర్వకముగా ఆఫీసులో చెల్లించి, బిడ్డింపొంది టెండరు ఆప్లికేషన్లతో జతపరచవలయును. టెండరు వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకోవచ్చును

		టెండర్ డిపాజిట్
1	స్ట్రీటులైటింగుకు వెల్లకిరసనాయిలు సప్లయిచేయుట	50/-
2	స్ట్రీటు పెట్రోమాక్సులైట్లు కిరసనాయిలుతో సహా అద్దె పద్ధతిమీద వెలిగించుటకు	50/-
3	స్టేషనరీ ఆర్టికల్సు సప్లయిచేయుట	50/-

B 2 1959-'60 సంవత్సరమునకు యీ క్రింద వివరించబడిన వేలముపాటలు పాడబడును. ది 19-5-'59 సాయంకాలము గం 3 ల నుంచి పంచాయితీ ఆఫీసువద్ద బహిరంగముగా వేలము జరుపబడును

గ్రామాధికారులవద్దనుంచి మోతుబరిసర్టిఫికెటు లేనిదేగాని, యిన్‌షియల్ డిపాజిట్ చెల్లించనిదే ప్రవేశించు పాటదారుని పాట అంగీకరించబడదు.

		యిన్‌షియల్ డిపాజిట్
1.	మార్కాటు ప్రదేశములో ఫీజులు వసూలుహక్కు	20/-
2.	బండ్లమీద ఫీజులు వసూలుహక్కు	20/-
3.	కంపోస్టుయిండు, రోడ్డుమీద, మార్టిలయందు చేడ, చెర్త తీసుకొనుహక్కు	20/-

పరుచూరు పంచాయితీ
15-5-'59.

టి. సుబ్బారావు, బి ఏ,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు

మామా-అల్లుళ్ళు పోటీ-నెం.3
నాయింట్లో తింటూ నాకంట్లోకి కారం కొడుతోడా - కారం వడ్డిస్తా - వడ్డిస్తా
బతో బాగుంటిగాని మామయ్యా కొంచెం కారం తక్కువ- అంతే-